


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

గురువారం, 01 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 54 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

రాజ్యసభలో అమిత్ షా ప్రకటన

కేరళకు ముందస్తు హెచ్చరికలు అబద్ధం

అమిత్ షా వ్యాఖ్యలపై కేరళ సీఎం పినరయి విజయన్

నేడు వయనాడ్‌లో రాహుల్, ప్రియాంక పర్యటన

న్యూఢిల్లీ,జూలై31(సూర్య వాస్తవం): కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడించారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు.కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 185కి చేరగా, ఇంకా 225 మంది ఆచూకీ లభించలేదు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. అప్పటికే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు వివరించారు. అయితే కేంద్రం ముందస్తు హెచ్చరికలతో ఒడిశా, గుజరాత్ సహా పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే కేరళ ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేదని తెలిపారు. అయితే ఇప్పటివరకు 185 మృతదేహాలను వెలికితీసినట్టు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు. భారీ వర్షాలు, వరదలతో

మిగతా 2లో..

## యూపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ,జూలై31(సూర్య వాస్తవం): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు. ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ చైర్మన్‌గా

మిగతా 2లో..

## ప్రధానిపై సభాహక్కుల నోటీసు

న్యూఢిల్లీ,జూలై31(సూర్య వాస్తవం): బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలను లోక్‌సభ స్పీకర్ రికార్డుల నుంచి తొలగించినప్పటికీ ఆ వ్యాఖ్యలున్న వీడియోను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసిన ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ ఎంపి చరణ్‌జిత్ సింగ్ చన్ని బుధవారం సభా హక్కుల తీర్మానానికి నోటీసు అందచేశారు. మంగళవారం లోక్‌సభలో కేంద్ర బ్జడెట్‌పై అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ కొన్ని వ్యాఖ్యలు చేయగా వీటిని సభాధ్యక్షుడు రికార్డుల నుంచి తొలగించారు. ఈ వ్యాఖ్యలపై సభలో తీవ్రస్థాయిలో రభస జరిగింది. కాగా..రికార్డుల నుంచి తొలగించిన వ్యాఖ్యల తాలూకు వీడియోను ప్రధాని మోడీ ఎక్స్‌లో పోస్టు చేయడాన్ని తప్పుపడుతూ కాంగ్రెస్ ఎంపి చన్ని లోక్‌సభ స్పీకర్‌కు ప్రధానిపై హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరుతూ నోటీసును సమర్పించారు.

## హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

**సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్య**

**ఇరాన్‌లో గార్డుతో సహా హనియాను కాల్చిన దుండగులు**

టెహ్రాన్,జూలై31(సూర్య వాస్తవం): గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ తో పోరాటం చేస్తున్న హమాస్ కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా (62) ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ

మిగతా 2లో..

## పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

మడకశిరలో పంపిణీ చేయనున్న బాబు

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండో నెల సామాజిక పెన్షన్లను ఒకటో తేదీన ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పెంచిన పెన్షన్ మొత్తాల పంపిణీలో ప్రజాప్రతినిధులు, మంత్రులు పాల్గనాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు అన్ని చోట్లా ప్రజాప్రతినిధులు భాగమయ్యేందుకు సన్నాహాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు మడకశిర మండలం గుండుమలలో లబ్దిదారులకు ఇంటి దగ్గరే పింఛన్లు అందజేయనున్నారు. మల్బరీ నాట్లు, పట్టు పురుగుల షెడ్లను కూడా పరిశీలిస్తారు. కరియమ్మదేవి ఆలయాన్ని సందర్శించి, గ్రామస్థులతో సీఎం మాట్లాడనున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.2,737.41 కోట్లను ఇప్పటికే బ్యాంకుల నుంచి విడుదల చేసి.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల వేల్ఫేర్ ఆఫీసర్లకు చేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64. 82 లక్షల మందికి గురువారం ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని సీఎస్ నీరభ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 1వ తేదీన 96 శాతం, 2న 100 శాతం పెన్షన్ల పంపిణీని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వఅద్ధులు, వితంతువులకు రూ.4 వేలు,

మిగతా 2లో..





# ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నాం

నేరుగా ఇసుకు తరలించేలా చర్యలు

ప్రజలపై భారం పడకుండా చూడండి

అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నామని, వినియోగదారులకు భారం కాకుండా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. రీచ్ నుంచి నేరుగా అవసరం ఉన్నవారికి ఇసుక తీసుకు వెళ్లగలిగితే భారం ఉండబోదని సీఎం వ్యాఖ్యానించారు. మైనింగ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐదేళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు. మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే.. 2019-24 మధ్య 7 శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు. ఐదేళ్లలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు, ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సమీక్షలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు. దీనిపై కేసులు నమోదు చేశామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

మిగతా 2లో..

## నేటినుంచి జనసేన అర్జీలు స్వీకరణ

అందుబాటులో ఉండాలని పార్టీ నేతలకు పవన్ ఆదేశాలు

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నేటినుంచి అర్జీలు స్వీకరణ కార్యక్రమం దృష్ట్యా ఆ పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగస్టు 1 నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు, సూచనలు స్వీకరించాలని

మిగతా 2లో..

JANASENA

## భారీగా డీఎస్పీల బదిలీలు ...

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనపై దృష్టిసారించింది. అందులో భాగంగా అధికారుల స్థానచలనంపై దృష్టిసారించింది.

అందులో భాగంగా ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గత ఐదేళ్లపాటు అరాచకానికి పాల్పడ్డ గత వైసీపీతో అంటకాగిన పలువురు డీఎస్పీలకు టీడిపి ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వలేదు వారందరినీ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు.అన్ని శాఖల్లో బదిలీలు చేపడుతున్న ప్రభుత్వం తాజాగా పోలీసు శాఖలో ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. తాడిపత్రిలో పని చేసి టీడీపీ నేతలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన చైతన్యపై జేసీ అనుచరులు 23 ప్రైవేటు కేసులు వేశారు. చైతన్యపై

మిగతా 2లో..

## ఎపి కేబినేట్ భేటీ వాయిదా

పెన్షన్ల పంపిణీతో వాయిదా పడ్డట్లు సమాచారం

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ఆగస్టు 2న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగవలసిన సమావేశం వివిధ ప్రభుత్వ కార్యాక్రమాల వల్ల వాయిదా వేశారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు పింఛన్ల (పంపిణీ కార్యక్రమం ఉ ండడంతో సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. పింఛన్ల పంపిణీని పండుగ వాతావరణంలోఅన్ని నియోజకవర్గాలు, గ్రామాల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. దీంట్లో భాగంగా మంత్రులు కూడా పంపిణీలో పాల్గొననున్న దృష్ట్యా

మిగతా 2లో..

## దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానం

ఎపికి క్యూ కడుతున్న పారిశ్రామిక వేత్తలు

అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

వివరాలు వెల్లడించిన మంత్రి భరత్

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ఉత్తమ పారిశ్రామక విధానాన్ని తీసుకురానున్నామని ఏపీ పరిశ్రమశాఖ మంత్రి టిజి భరత్ వెల్లడించారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమీక్ష నిర్వహించిన

మిగతా 2లో..

## గోబెల్స్ పత్రికలపై చర్యలు తప్పవు

**జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి**

**మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరిక**

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): అబద్దాలు ప్రచారం చేస్తున్న గోబెల్స్ పత్రికలపై చర్యలు తీసుకుంటామని సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. ఆగస్టు 1న లబ్దిదారుల ఇంటి వద్దే పింఛను అందిస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంపై తప్పుడు రాతలు తగవని హితవు పలికారు. గత ప్రభుత్వం చేతగానితనం వల్లే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆక్షేపించారు. బిల్లులు చెల్లించకపోవడంతో నాడు చాలా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని నిలిపివేశాయిని గుర్తు చేశారు. పేదలకు వైద్యం అందకుండా చేసిన చేతగాని పాలన జగన్‌ది అని మండిపడ్డారు. కూటమిపై ప్రజలు పెట్టుకున్న

మిగతా 7లో..



## కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం?

సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి లో చేరిన వైసిపి ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు సార్

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

పార్టీలో చేరిన వారిని అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ

7లో

**కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం, గుడిపల్లి కుప్పంకు చెందిన పలువురు ఎంపీటీసీలు సర్పంచ్లు, కుప్పం మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల కూటమి అభ్యర్థులతో ఎన్నికలలో విజయం సాధించి అధికారం చేపట్టడంతో కుప్పం నియోజకవర్గంలో రాజకీయ కదలిక మొదలైంది.**

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## ఎపి కేబినేట్ భేటీ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

ఈ మంత్రి వర్గ సమావేశాన్ని వారం చివరల్లో నిర్వహించనున్నారు.గత ఎన్నికల్లో ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇళ్ల పంపిణీ తదితర హామీలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆయా శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో చర్చించాల్సిన అంశాలను, ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖకు అందజేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులకు ఏపీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ (ఔ॥సజీశిశ ఐబీపజీస ఖసజీబజీట) ఆదేశాలు జారీ చేశారు.

## పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

వికలాంగులకు రూ.6 వేలు అందిస్తున్నారు. జూలై ఒకటో తేదీన గుంటూరు జిల్లా పెనుమాకలోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి చంద్రబాబు పింఛన్ అందజేశారు. పాముల నాయక్‌కు వృద్ధాప్య పింఛన్, ఆయన భార్యకి కూడా రాజధానిలో భూమిలేని వారికి ఇచ్చే పింఛన్, కూతురు సాయికి వింతంతు పింఛన్ అందజేశారు. పింఛన్ పంపిణీ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలోని మసీదు సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌తోపాటు మూడు నెలల బకాయిలను కూడా అందజేసినట్టు చెప్పారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు చంద్రబాబు. తాను తొలి పింఛన్ ఇచ్చిన కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంని హామీ ఇచ్చారు. చుట్టూ పక్కా భవనాలు ఉంటే ఈ ఒక్క కుటుంబం మాత్రం పూరిగుడిసెలో ఉందని చెప్పారు. తర్వాత వారం రోజుల్లోనే ఇంటి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యేలా చూశారు. చంద్రబాబు నాలుగు వేల పెన్షన్ ను ఎన్నికల హామీగా ఇచ్చారు. వెంటనే అమలు ప్రారంభించారు. గత మూడు నెలల బకాయిలుతో కలిసి ఏడు వేల రూపాయలు గత నెలలో పంపిణీ చేశారు. ఈ నెల నుంచి ఒక్కొక్కరికి నాలుగు వేల పెన్షన్ అందనుంది.

## హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

గార్డ్స్ కోర్‌ను ఉటంకిస్తూ ఈ కథనం ప్రసారం చేసింది. మరోవైపు హమాస్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు ముసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశాడు. ఇది కుట్రపూరిత చర్య. దీనికి బదులు తప్పదు అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు. ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ తెలుసుకుంది. అయితే, వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికార ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయాలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలోని ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990లో తొలిసారిగా హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయపరమైన సలహాలిస్తూ ఆయనకు కుడి భుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత.. హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా ఎంపికై గాజా పట్టీని పాలించాడు. అయితే, 2007 జూన్‌లో పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు. నాటి నుంచి గాజాలో ఫతా–హమాస్ యుద్ధం జరుగుతోంది. దీంతో అబ్బాస్ ఆదేశాలను పక్కనపెట్టి గాజాలో ప్రధాని బాధ్యతల్లో కొనసాగాడు. 2017 హమాచ్ చీఫ్‌గా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అమెరికా అతడిని ప్రపంచ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. 2019లో గాజా పట్టిని వీడి అప్పటి నుంచి ఖతర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హనియా ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు, మనవరాళ్లు మరణించినట్లు అప్పట్లో హమాస్ ప్రకటించింది. కుటుంబసభ్యులను కోల్పోయినా ఇజ్రాయెల్‌పై పోరాటం ఆగద్దొని అప్పట్లో హనియా చెప్పినట్లు తెలిసింది. బందీల విడుదల, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాల్లో ఇతడు కీలకంగా వ్యవహరించాడు.

## ఉపాధి హామి పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులకు ఊతం

జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు, పూల తోటల పెంపకం...

జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

విజయవాడ,జూలై31(సూర్య వాస్తవం):

ఉపాధి హామి ఊతంతో చిన్న సన్నకార రైతులకు నూరు శాతం సబ్సిడి క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామని జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు, పూలతోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. సృజన తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మైలవరం మండలం కొత్త మంగాపురంలో చేపట్టిన మల్లెతోటలను బుధవారం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించారు.ఈ సందర్భంగా కొత్త మంగాపురం మల్లెతోట రైతు కుప్పాళ్ళ ముత్తయ్య నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను బలహీన వర్గానికి చెందిన రైతునని జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా ఒకటిన్నర ఎకరాలలో మల్లెతోట సాగును ప్రారంభించినట్లు తెలిపారు. మల్లె తోట పెంపకానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం, నీరు పోయడం, ఎరువులు వేయడం దుక్కి దున్నడానికి అవసరమయ్యే పూర్తి ఖర్చులను ఉపాధి హామి పథకం ద్వారా పొందడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ ప్రాంతం మల్లె సాగుకు ఎంతో అనుకూలమని మార్కెట్ సౌకర్యం కూడా ఉండడంతో తన ఆర్థిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తన లాంటి రైతులకు ఉపాధి హామి పథకం ఎంతో ఉపయోగపడుతుందని రైతు ముత్తయ్య కలెక్టర్‌కి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1760 ఎకరాలలో జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా పండ్లు, పూల తోటల సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. 40 ఎకరాలలో రైతులు మల్లె, గులాబి తోటల పెంపకాన్ని చేపట్టారని, మిగిలిన 1720 ఎకరాలలో మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల జాతి మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతులు వారికి అవసరమైన నాణ్యత గల పూలు, పండ్ల మొక్కలు, ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకునేందుకు ఉపాధి హామి పథకం నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కలు నాటడంతో పాటు మూడు సంవత్సరాల పాటు మొక్కల పెంపకం నిర్వహణకు అంతర పంటలు చేపట్టేందుకు అయ్యే పనులను జాతీయ ఉపాధి హామి పని దినాలలో కేటాయించడం జరుగుతుందన్నారు.

చిన్న సన్నకారు రైతులకు పండ్లు, పూల తోటల పెంపకం ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని పండ్లు పూల సాగును చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు ఉపాధి హామి ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా. సృజన తెలిపారు. మల్లె తోట సందర్శనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ జె. సునీత, డిపివో యన్.వి. శివ ప్రసాద్ యదవ్, ఏపిడి వెంకటేశ్వరరావు, ప్లాంటేషన్ మేనేజర్ కె. ఉషారాణి, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ ఎస్ వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## వయనాడ్ విపత్తుపై ముందస్తు హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

అతలాకుతలం అయిన కేరళ రాష్ట్రం వయనాడ్‌కు భారత వాతావరణ శాఖ ముందుగానే రెడ్ అలర్ట్ జారీ చేసిందన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను కేరళ సీఎం పినరయి విజయన్ ఖండించారు. ఈ విషయంలో తమకు ఎలాంటి ముందస్తు అప్రమత్తత సంకేతాలు జారీ చేయలేదని పేర్కొన్నారు. 'విపత్తుకు ముందు కేంద్రం వయనాడ్‌కు రెడ్ అలర్ట్ ప్రకటించిందనేది అవాస్తవం. అధికారులు హెచ్చరికలు జారీ చేయడానికి ముందే కొండచరియలు విరిగిపడ్డాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పును ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడానికి ఇది సమయం కాదు. కష్టా?లో ఉన్న ప్రజలకు భరోసానివ్వాల్సిన సమయమిది. మృతుల కుటుంబాలకు అండగా



నిలవాలి. ఇందుకోసం కేంద్రం మాకు సంపూర్ణంగా సహకరించాలి. కొండచరియలు విరిగిపడటానికి ముందు భారత వాతావరణ శాఖ(ఎఓఆ) వయనాడ్‌కు ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీ చేసింది. ఈ ప్రాంతంలో 500 మి.మీ.ల వర్షపాతం నమోదవుతుందని చెప్పింది. కానీ సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఐఎండీ అంచనాలకు మించి వర్షాలు పడ్డాయి' అని పినరయి పేర్కొన్నారు. కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడించారు.

అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న రాష్ట్రానికి ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీఎం పినరయి విజయన్ పైవిధంగా వ్యాఖ్యానించారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు దాదాపు 158 మంది ప్రాణాలు కోల్పోయారు. 200 మందికి పైగా గాయపడ్డారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందునా ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు 144 మృతదేహాలను వెలికితీసినట్లు హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ బుధవారం రాజ్యసభలో ప్రకటించారు. భద్రతా బలగాలు 5 వేల 500 మందిని రక్షించాయి. 8 వేల మందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించామని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని బాధితులకు పునరావాసం కల్పించి, ఆహారం సరఫరా చేస్తున్నట్లు వెల్లడించింది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం కేరళలోని వయనాడ్‌ను సందర్శించి కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటన బాధితులను పరామర్శిస్తారని వర్గాలు తెలిపాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాహుల్, ప్రియాంక బుధవారం వయనాడ్‌ను సందర్శించవలసి ఉండగా భారీ వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా వారు అక్కడకు చేరుకోలేరని అధికారులు తెలియచేశారు. దీంతో వారిద్దరూ తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మేప్పడిలోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాల, సెయింట్ జోసెఫ్ అప్పర్ ప్రైమరీ స్కూలులో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను రాహుల్, ప్రియాంక గురువారం సందర్శిస్తారని వర్గాలు తెలిపాయి. మేప్పడిలోని డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీని కూడా వారిద్దరూ సందర్శిస్తారని వారు చెప్పారు.

## ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

మైనింగ్ శాఖలో అస్తవ్యస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, వివిధ ప్రాంతాల్లో ఇసుక లభ్యత, ధరలపై సమీక్ష నిర్వహించారు. రవాణా ఖర్చుల కారణంగా కొన్ని చోట్ల అనుకున్నంత తక్కువ మొత్తానికి ఇసుక దొరకని అంశంపైనా చర్చ జరిగింది. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా కొత్తగా ఏయే విధానాలు అవలంబించే అవకాశం ఉందన్న అంశంపై కూడా సమీక్షలో చర్చించారు.

## దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానం

మొదటిపేజీ తరువాయి..

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014–19 వరకు చంద్రబాబు హయాంలో ఏపీలో పారిశ్రామిక విధానాన్నికి ఆకర్షితులైన అనేక మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చారని వివరించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేండ్లలో పరిశ్రమల ఏర్పాట్లకు ఫ్రెండ్లీ వాతావరణం కల్పించలేకపోయారని ఆరోపించారు. గతంలో పెట్టుబడులకు పారిశ్రామక వేత్తలు భయపడే పరిస్థితి ఉండేదని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ , క్లస్టర్ పాలసీని 45 రోజుల్లో తీసుకురానున్నామని తెలిపారు. ఏపీలో సహజ సిద్ధమైన వనరులున్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్తామని వివరించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపుపై చర్చ జరిగిందన్నారు. ప్రస్తుతం ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డగ్ పార్క్, కడప జిల్ల కొప్పర్తిలో క్లస్టర్లున్నాయని తెలిపారు. కొత్తగా కుప్పం, లేపాక్షి, శ్రీకాకుళం జిల్లా మొల్లపేట, ప్రకాశం జిల్లా దోనకొండలో పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారని వెల్లడించారు. సుమారు 75 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల బీపీసీఎల్ ఇండస్ట్రీ ఏపీకి రాబోతుందని వివరించారు. అంతకుముందు పరిశ్రమల శాఖపై సీఎం చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. గత 5 ఏళ్ల కాలంలో పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒప్పందం చేసుకున్న పారిశ్రామిక వేత్తలు వైసీపీ ప్రభుత్వంలో వెనక్కి వెళ్లారని అధికారులు తెలిపారు. ప్రభుత్వం సహకరించకపోవడం, వివిధ కారణాలతో వేధింపులకు పాల్పడడంతో భూ కేటాయింపులు జరిగిన తరువాత కూడా పలు కంపెనీలు వెళ్లిపోయాయన్నారు.ఇండస్ట్రీ కోసం కేటాయించిన భూముల కబ్జాలతో పాటు..అధికార దుర్వినియోగం జరిగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రం నుంచి విడిచిపోయిన కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తల్లో తిరిగి నమ్మకాన్ని కల్పించేందుకు స్వయంగా తాను మాట్లాడుతానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆయా జిల్లాల్లో ఉన్న భూముల లభ్యత.. ఏఏ ప్రాంతాలు ఇండస్ట్రియల్ క్లస్టర్స్‌కు అనుకూలం అనే అంశాలపై చర్చ జరిగింది. మంత్రులు టిడి భరత్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.



## భారీగా డిఎస్పీల బదిలీలు ...

మొదటిపేజీ తరువాయి..

శాఖాపరమైన విచారణ జరపాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.రాజంపేటకు బదిలీ అయినా సరే తాడిపత్రికి వచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులపై దాడి చేశారని చైతన్యపై అభియోగాలు ఉన్నాయి. రాజంపేటలో కూడా వైసీపీ కోసం డీఎస్పీ చైతన్య పని చేశారని, తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ బదిలీ అయ్యారు. పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## గోబెల్స్ పత్రికలపై చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి..

నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ ఈ రాష్ట్రాభివృద్ధికి, ప్రజారోగ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.

## నేటినుంచి జనసేన అర్జీలు స్వీకరణ

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలిచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ప్రజలు చెప్పే సమస్యలు, వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించాలని సలహా ఇచ్చారు. ఈ మేరకు ఆగష్టు 1 నుంచి సెప్టెంబరు 11 వరకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యేల వివరాలను జనసేన పార్టీ ప్రకటించింది. మంగళవారం తనతో భేటీ అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించిన హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్ లార్సన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతిపై కేంద్రీకృతమై ఇటువంటి నిర్మాణాత్మక చర్చలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. 'మీ భాగస్వామ్యంతో యువతలో ఉన్న సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో చాలా కీలకమైనది. ఆంధ్రప్రదేశ్ అంతటా స్థిరమైన అభివృద్ధిని పెంపొందించేందుకు మీరు సహకారం ఇస్తారని ఆశిస్తున్నాను' అంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.కాగా మంగళవారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో అయిన యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిపర్ లార్స్‌న్ భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులు నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలపై వీరి మధ్య చర్చ జరిగింది. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని, వారి ప్రతిభకు తగిన అవకాశాలు అందించడంలోనూ, ఉన్నత విద్యకు అమెరికా వెళ్ళేవారికీ తగిన సహకారం, మార్గనిర్దేశనం అందించాలని వారిని పవన్ కళ్యాణ్ కోరారు.

## యూపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

మొదటిపేజీ తరువాయి..

బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ చైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితోపాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ చైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

## ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి

అమరావతి,జూలై31(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ధరల స్థిరీకరణపై దృష్టిసారించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ రైస్ ధరల తగ్గింపుపై దృష్టిసారించారు. ఇటీవలే వ్యాపారులతో మంత్రి సమావేశమయ్యారు. బియ్యం, కందిపప్పు ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడవద్దని, సామాన్య జనాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకి సామాన్యులు విలవిల్లాడుతున్న వేళ ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కిలో ధర రూ.160గా ఉండగా దానిని రూ.150కి తగ్గిస్తున్నామని ప్రకటించారు. ఇక బియ్యం ధరను రూ.48 నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బుధవారం స్పందించారు. తగ్గించిన ధరలతో రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నామని, గురువారం నుంచి విక్రయిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించామని నాదెండ్ల మనోహర్ వివరించారు. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ నెల రోజుల వ్యవధిలో బియ్యం, కంది పప్పు ధరలను రెండుసార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన ప్రస్తావించారు. ధరల స్థిరీకరణలో భాగంగా ఇటీవల కూడా బియ్యం, కందిపప్పు ధరలను స్వల్పంగా తగ్గించారు. ఈ నెల 11 నుంచి రైతు బజార్లలో కిలో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.180 ఉండగా రూ.160కి, స్టీమ్డ్ రైస్ కేజీ రూ.55.85 నుంచి రూ.49కి, ముడి బియ్యం కేజీ రూ.52.40 నుంచి రూ.48కి తగ్గించారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసానికి సాక్షి కేరళ !

ప్రకృతి విధ్వంసానికి పరాకాష్టగా కేరళ విలయాన్ని చూడాలి. అక్కడి కొండలు, గుట్టలను, భారీ వృక్షాలను నరుతూ పోతున్నారు. పెరుగుతున్న జనాభా కారణంగా కేరళ కూడా ఇలాంటి విధ్వంసానికి సాక్షిగా నిలిచింది. అందుకే అదే విషాదం.. దేవభూమిగా పేరున్న అందాల కేరళలో విధ్వంసం జరిగింది. విలయం సృష్టించింది. ఇప్పటికే 13 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఓ గ్రామం నేలమట్టం అయ్యింది. నిజంగా ఇదో హెచ్చరికగా చూడాలి. దేశం యావత్తూ దీనినుంచి గుణపాఠ చేర్చుకోవాలి. ఇలాంటి విధ్వంసాలకు కారణాలు తెలుసుకోవాలి. ప్రకృతిని దెబ్బతీస్తే దాని దెబ్బ ఎలా ఉంటుందో గమనించాలి. ఏటా వచ్చే రుతుపవనాలు కేవలం వర్షాలను మాత్రమే కురిపించి ఆగిపోవడం లేదు. విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు 3 వేల 782 జరిగితే అందులో కేరళలోనే అత్యధికంగా జరిగాయన్నది పార్లమెంట్ సాక్షిగా 2022లో కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడించిన వాస్తవం. తాజాగా మరోసారి వయనాడ్‌లో జిల్లాలో వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం తో కేరళ తీవ్రంగా తల్లడిల్లిపోతోంది. అందాల టీ తోటలకు, పచ్చని ప్రకృతికి పేరున్న వయనాడ్ ఇప్పుడు వరదల ధాటికి భయానకంగా మారింది. ముఖ్యంగా వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, చురామల, మందక్కాయి, అట్టమల, నులుప్పుజ పరిసర ప్రాంతాల్లో విరిగిపడ్డ కొండచరియలు వందలాది కుటుంబా లలో విషాదం నింపాయి. మృతుల సంఖ్య పెరుగుతూనే వస్తోంది. భారీ వర్షాలు కూడా కురుస్తూ ఉండటం స్థానిక నదులు ఉప్పొంగుతున్నాయి. నీటిలో కొట్టుకొస్తున్న మృత దేహాల్లో తమ వారున్నారేమో అన్న భయం, ఆందోళన స్థానికుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏటా జరుగుతున్న ఈ విధ్వంసానికి ఇప్పటికే కొన్ని కళ్లు అలవాటుప డిపోయినా? తమ కళ్ల ముందే తమ రక్తసంబంధీకులు, స్నేహితులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతుంటే వారి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరి తరం కావడం లేదు. నిజానికి ఈ పరిస్థితి కేరళకు కొత్తేం కాదు. జులై, ఆగస్టు నెలలు వస్తే చాలు కేరళలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం కొన్నేళ్లుగా సర్వ సాధారణంగా మారుతూ వస్తోంది. కేరళకు పశ్చిమాన విస్తారమైన సముద్రతీరం ఉంటే? తూర్పున పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతి జులై నెలాఖరు, ఆగస్టు నెలల్లో విస్తారమైన వర్షాలు కురుస్తాయి. ఫలితంగా కొండల్లో ఉన్న సెలయేళ్లు, నదులు ఉధృతంగా ప్రవహిస్తూ కొన్ని సార్లు ఈ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. 2018లో వచ్చిన వరదలు కేరళలో విధ్వంసం సృష్టించాయి. సుమారు 600 మంది ప్రాణాలు కోల్పోగా ఏకంగా 31 వేల కోట్ల రూపాయలన ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు 2015-2019 మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా సంభవించిన అత్యంత ఘోర విపత్తులలో ఒకటిగా ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. 2019లోనూ సంభవించిన వరదల కారణంగా 121 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 2 లక్షల మంది బాధితులుగా మిగిలారు. అలాగే అదే ఏడాది కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 22 వేల మంది నిరాశ్రయులయ్యారు. 2020 ఆగస్టులో ఇడుక్కి, వయనాడ్, మలప్పురం, కొట్టాయం ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, విరిగిపడ్డ కొండచరియలు కారణంగా 66మంది ప్రాణాలు కోల్పోయారు. 2021లో 42 మంది, 2022లో 32 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. తాజాగా వయనాడ్ జిల్లాలో జరిగిన ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం ఇంకా పూర్తి స్థాయిలో వెల్లడి కావాల్సి ఉంది. 2024 జనవరిలో కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ సైన్సెస్ .. మిచిగాన్ టెక్నాలాజికల్ యూనివర్శిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీలు సంయుక్తంగా చేసిన పరిశోధనలో కేరళకు సంబంధించి ప్రమాద ఘంటికలు మోగించే వాస్తవాలు వెల్లడయ్యాయి. రాష్ట్రం మొత్తం మీద 13 శాతం భూభాగంలో ల్యాండ్ స్లైడ్స్ విరుచుకుపడే ప్రమాదం ఉందని తేలింది. ప్రధానంగా ఇడుక్కి, పాలక్కడ్, మలప్పురం, పత్తణంతిట్ట, వయనాడ్ ప్రాంతాలు అత్యంత ప్రమాదకరమైన జోన్‌లో ఉన్నాయని ఆ పరిశోధన వెల్లడించింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నప్రాంతాల మ్యాప్‌ను కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ సిద్ధం చేసింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధన ప్రకారం కేరళలో 43 శాతం భూభాగం భూపాతానికి గురయ్యే ప్రమాదం ఉందని తేలింది. ఇడుక్కిలో 74 శాతం, వయనాడ్‌లో 51 శాతం భూభాగం ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని ఆ సంస్థ వెల్లడించింది. 2019లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో కేరళ వ్యాప్తంగా 80 సంభవించాయి. 2018లో ఏకంగా 341 ఘటనలు జరిగాయి. వాటిల్లో కేవలం ఇరుక్కి జిల్లాలోనే 143 ఘటనలు జరిగాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో మొత్తంగా 3782 ఘటనలు సంభవించగా అందులో కేవలం దక్షిణాదిలోనే 2239 ప్రమాదాలు జరిగాయి. మిగిలిన ప్రాంతాల్లో చూస్తే అత్యధికంగా పశ్చిమ బెంగాల్లో అత్యధికంగా 376 ఘటనలు జరిగాయి. 2018 నుంచి 2021 మధ్య కాలంలో కేవలం ఒక్క కేరళ రాష్ట్రంలోనే సుమారు600 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయు లయ్యారు. కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు పడటం నదులు పొంగడం మాకు అలవాటే. కానీ మంగళవారం వేకువ జామున విపరీతమైన నీటి ప్రవాహ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఎప్పుడూ వినని శబ్దాలు. కేరళలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వయనాడ్ అల్లాడిపోయింది. దీనికి తోడు కొండచరియలు విరిగిపడటంతో వందల మంది కొట్టుకుపోయారు. శిథిలాలు తవ్వి తీస్తున్న కొద్దీ శవాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి.

## గంటల్లోనే ఏకంగా 50 లక్షల మంది రిటర్నులు దాఖలు

న్యూఢిల్లీ,జూలై31(సూర్య వాస్తవం): జూలై31తో గడువు పూర్తికానుండటంతో.. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు పన్ను చెల్లింపుదారులు పోటెత్తారు. జులై 31వ తేదీ ఒక్కరోజే సాయంత్రం ఏడు గంటలవరకు ఏకంగా 50 లక్షల మంది రిటర్నులు దాఖలు చేశారని ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ప్రస్తుత మదింపు సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లకుపైగా రిటర్నులు దాఖలైనట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. గడువు ముగియనున్న నేపథ్యంలో ఇ-ఫైలింగ్ పోర్టల్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ఐటీ శాఖ తెలిపింది. ఐటీఆర్ ఫైలింగ్, పన్ను చెల్లింపు, ఇతర సేవల్లో సాయం చేసేందుకు.. హెల్ప్‌డెస్క్, లైవ్ చాట్‌లు, సామాజిక మాధ్యమాల ద్వారా నిత్యం అందుబాటులో ఉన్నట్లు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. గత ఏడాది మొత్తం 8.61 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి.

## జిఎస్టీ వాతలపై గళంవిప్పిన గడ్కరీ

న్యూఢిల్లీ,జూలై31(సూర్య వాస్తవం): జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు.

ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్‌టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారిపట్టిన చర్చ

**వ్యక్తిగత విమర్శలు.. దూషణలకే పరిమితమైన నేతలు**
**గత ప్రభుత్వం గొప్పలుచెప్పుకునే ప్రయత్నంచేసిన కేటీఆర్**
**కేటీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సిఎం రేవంత్, మంత్రులు**
**నేను బాగానే చదువుకున్నా**
**రెండు డిగ్రీలు చేసి .. ఉద్యోగం కూడా చేశా**
**సిఎం రేవంత్ రెడ్డి ఏం చదివాడో తెలియదు**
**చదువులపై కెటీఆర్, రేవంత్ పరస్పర విమర్శలు**

హైదరాబాద్,జూలై31(సూర్య వాస్తవం): తెలంగాణ అసెంబ్లీ బడె&రుట్ సమావేశాలు ఏడో రోజూ బుధవారం వాడీవేడీగా సాగాయి. పరస్పర విమర్శలు, ఆరోపణలు,దూషణలతో అసలు సమస్యలు పక్కకు పోయాయి. బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. దానిపై సమగ్రంగా సాగాల్సిన చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. అసలు చర్చ కాస్త పక్కదారి పట్టింది. కాసేపు మంత్రులు వర్సెస్ కేటీఆర్‌గా పరిస్థితులు నడవగా.. మరికొద్దిసేపు సీఎం రేవంత్ రెడ్డి-కేటీఆర్‌ల మధ్య పెద్ద మాటల యుద్ధం నడిచింది. ఈ క్రమంలో ఒకింత ఆగ్రహానికి లోనైన ముఖ్యమంత్రి.. కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నం చేయకండి అని హెచ్చరించారు! చర్చను ప్రారంభించిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్..గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన పనులపై ఫోకస్ చేస్తూ..కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని విమర్శలకు దిగారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని ఆరోపణలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు.. చేయండి. మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాము. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ గట్టిగా తన వాదనలు వినిపించారు. కేటీఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోసం అనే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పదేళ్లు ఏలిన మీరు పది నెలలు నిండని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించిన ఏడాది సిరిసిల్లలో నేతన్నలు ఆ చీరలు నేశారా?. మీ బినామీలకు కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి తూకంలో తెచ్చారా?. కమిషన్లు కొట్టి పేదలను మోసం చేశారా.. లేదా?. ఎంఎంటీస్‌ను ఎయిర్ పోర్ట్‌లోనికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు..? దీని వెనుక ఉన్న కుట్ర ఏంటి?. ముచ్చర్ల భూ సేకరణపై వారే ఊహించుకుంటున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలా మారుస్తానని మీలా నేనెప్పుడూ అబద్దాలు చెప్పలేదు' అని రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి లక్షమందితో పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.

మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని తెలిపారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు.

పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సన్నాసులు గ్రూప్ 2 వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ అవమానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. జీవో 46సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్‌ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్‌కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్‌లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ప్రయివేటు రంగంలో ఉద్యోగాలకు 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదని, అవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. శాసనసభలో ద్రవ్య వినియమ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

సీఎం రేవంత్ రెడ్డి పాలసీలు తెస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పాలసీ తేలేదు. కేసీఆర్ అంటే జలసీ తప్ప.. ఏ పాలసీ తేలేదు. మహేశ్వరంను న్యూయార్క్‌లా, మూసీని లండన్ థేమ్స్ నదిలా మారుస్తాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏంటో ప్రజలు తేల్చుతారు. నేను చదువుకుని వచ్చాను. నేను రెండు మాస్టర్ డిగ్రీలు చదివాను. పుణెలో మాస్టర్స్‌లో బయోటెలక్నాలజీ చేశాను. న్యూయార్క్ వెళ్లి ఎంబీఏ చేశాను. గుంటూరులో కూడా ఇంటర్ చదివాను. అంతటా చదివాను. సర్టిఫికెట్లు చూపే పరిస్థితి నాకుంది. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. వారు ఎక్కడ చదువుకున్నారో నాకు తెల్వదు. ఏం చదువుకున్నారో తెల్వదు. నేనైతే కష్టపడ్డాను.. ఉద్యోగం సంపాదించాను. అదే ఉద్యోగం మీద ఇండియాకు వచ్చాను. మరి నాకు ఇంటెలిజెన్స్ ఉందా లేదా అంటే నేను పోటీ పరీక్షలు రాశాను. ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యాను. ముఖ్యమంత్రి గతం గురించి నాకు తెల్వదు కానీ ఆయన గురించి రకరకాలుగా చెప్తారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏందో అందరూ విన్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రేవంత్ రెడ్డి చాలా అదృష్టవంతులు. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన గురించి గొప్పగా చెబుతున్నాను. రేవంత్ రెడ్డి దాదాపు 18 ఏండ్ల నుంచి నాకు తెలుసు. మంచి మిత్రులు.. చాలాసార్లు బయట మాట్లాడుకున్నాం. గత 10 ఏండ్లలో చెడింది.. అదే వేరే విషయం అని కేటీఆర్ తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. నేను కొండారెడ్డిపల్లి, తాండ్ర, వనపర్తి, హైదరాబాద్‌లో ప్రభుత్వ విద్య అభ్యసించాను. నేనేం జ్ఞానం కోసం పక్క రాష్ట్రాలకు పోలేదు. గుంటూరు కూడా పోలేదు. 610 జీవో, ముల్కీ రూల్స్ అప్లై చేసినా.. తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి నాకు అర్హత ఉంది. మరి గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదు అని రేవంత్ వ్యాఖ్యానించారు. వెంటనే కేటీఆర్ స్పందిస్తూ.. గుంటూరులో 11, 12 చదివాను. విజ్ఞాన్‌లో చదివాను అనే విషయం చెబుతూనే ఉన్నాను. దాచడం లేదు. కానీ ప్రయివేటు రంగంలో ఉద్యోగం సంపాదించాను. 610 జీవో ప్రయివేటు రంగంలో వర్తించదు.. కేవలం ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తుందన్న విషయం గ్రహించాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.

# అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

**అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన**
**అప్పులే కాదు..సంపద సృష్టించి ఇచ్చాం**
**కరోనాతో కొంత ఇబ్బందిపడ్డ మాట వాస్తవం**
**బట్టకాల్చి మీదవేసేలా కాంగ్రెస్ పాలన**
**ద్రవ్య వినిమయ చర్చలో కేటీఆర్**
**రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా**
**పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు**
**ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు**
**అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు**
**ఎన్నికలకు ముందు రజనీకాంత్.. తరవాత గజనీకాంత్**
**అశోక్‌నగర్ వెళ్లి ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అడుగుదాం**
**కాంగ్రెస్ ఉద్యోగం ఇచ్చిందంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా**
**బిఆర్‌ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల మేరకే ఉద్యోగాల భర్తీ**
**ప్రభుత్వ తీరు అధ్వాన్నంగా ఉందని అసెంబ్లీ కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,జూలై31(సూర్య వాస్తవం): కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకోని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్నరేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరుతూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకారం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు ..శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా..., హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శస్తే కేసులు..ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్ధాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ. 369 కోట్లు. 2022-23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ. 5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ. 5944 కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కొంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక నష్టం జరిగినప్పటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆపొద్దని చెప్పి వాటికి ఇచ్చాం. ఉద్యోగులకు కొందరికి జీతాలు ఆలస్యంగా ఇచ్చి ఉండొచ్చు. నిన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాల్లేవు అని చెప్పారు. విమర్శ కోసం విమర్శ చేయొద్దు. ఆలోచించండి అని కేటీఆర్ భట్టి విక్రమార్కకు సూచించారు. ప్పులు రెవెన్యూ రిసిట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నామంటే జీతాల కోసం అప్పులు చేసే పరిస్థితి లేదు. ఎస్‌వోటీఆర్‌లో అంటే సొంత వనరుల్లో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి తప్పు ప్రచారం మానుకోండి. 6 లక్షల 71 వేల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదు. అప్పుల విషయంలో హరీశ్‌రావు వివరంగా మాట్లాడారు. గ్యారెంటీలు మాత్రమే ఇచ్చి వాటికి కట్టే అవసరం లేని వాటిని కూడా కలిపి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయాక కూడా ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడ్‌లో ఉండకూడదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన నికర అప్పు కేవలం 3 లక్షల 85 వేల 340 కోట్లు మాత్రమే. సభను, ప్రజలను తప్పుదోవ పడట్టించే ప్రయత్నం చేయకండి అని కేటీఆర్ సూచించారు. పదేండ్ల ప్రస్థానంలో తెలంగాణ తన సొంత కాళ్ల మీద నిటారుగా నిలబడ్డది. అనేక మంది శాపనార్థాలను తట్టుకొని, సవాళ్లను అధిగమించి ఇవాళ తెలంగాణ సిరిసిపందలతో బారతదేశ భాగ్యరేఖలను మార్చే రాష్ట్రంగా అగ్రభాగాన నిలబడిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్బీఐ గణాంకాలు నిజాలను నిగ్గు తేలుస్తున్నాయి. సత్యాల మీద ముసుగులు వేయడం అంత సులభం కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. భారతదేశంలోనే తెలంగాణ 74 శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండించర్‌త్ అగ్రభాగాన ఉన్నట్లు ఆర్బీఐ లెక్కలను సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో కోట్ చేశారు. ఈ విషయంలో మనం చాలా స్పష్టంగా ఇతర రాష్ట్రలతో పోల్చితే మనం చాలా బెటర్‌గా ఉన్నాం. తెలంగాణలో రూపాయిలో కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ 47 పోతే 53 పైసలు అదనంగా ఉన్నాయి. కేరళలో 82 పైసలు, హర్యానాలో 81 పైసలు, పంజాబ్‌లో 79 పైసలు, వెస్ట్ బెంగాల్‌లో 69, ఏపీలో 61, రాజస్థాన్‌లో 59 పైసలు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ కింద పోతున్నాయి. జాతీయ సగటు 56 పైసలు. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌లో అత్యల్పంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. తిమ్మినిబమ్మి చేయొద్దని సూచిస్తున్నా. వడ్డీలు, జీతాల కోసం డబ్బులు సరిపోవట్లేదని వారు మాట్లాడడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు బుదశారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఆపై ద్రవ్య వినిమయ బిల్లుపై సభలో చర్చను బీఆర్‌ఎస్ సభ్యుడు కేటీఆర్ మొదలు పెట్టారు. పదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి.. తెలంగాణ చీకట్లతో నిండిపోతుందని చెప్పారని.. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా?.. అని ఉమ్మడి రాష్ట్రంలో హేళన చేశారని గుర్తుచేశారు. పదేళ్లలో రాష్ట్ర సంపద పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చాక.. మాట మారుస్తున్నారన్నారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ - తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు టాప్-4 స్టేట్స్‌లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదని ప్రశ్నించారు. ఓట్లకు ముందేమో అభయహస్తం.. ఓట్ల తర్వాత శూన్యహస్తమని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా బీఆర్‌ఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. మంచి నిర్ణయాలకు బీఆర్‌ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలా దివాలా తీసిందనడం కరెక్ట్ కాదన్నారు. కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కరోనా ముందు తాము కూడా జీతాలు సక్రమంగానే ఇచ్చామని చెప్పారు. రైతుబంధు, పింఛన్లు, కల్యాణలక్ష్మి ఆగవద్దని అనుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సాయం ఆపకూడదని నిధులు మళ్లించి ఉండవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాలు లేవని.. బీఆర్‌ఎస్ పాలనలో అప్పులు.. రెవెన్యూ బిల్లులకు లోబడి ఉన్నామన్నారు. మేం చేసిన నికర అప్పు రూ.3,85,340 కోట్లు మాత్రమే. మేం చేసిన అప్పులు చెప్పినవాళ్లు.. మేం ఇచ్చిన ఆస్తుల గురించి చెప్పాలి. సందప చూస్తేనే అప్పులు ఇస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అశోక్‌నగర్ వచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. నిజంగా రాహుల్ ట్వీట్, వీరి నిర్వాకం చూసిన తర్వాత గోబెల్స్ బతికి ఉంటే వీళ్ల దగ్గర ట్యూషన్ నేర్చుంటా అని పోతుండే. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని బ్జడెట్‌లో చెప్పారు. నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు.. పరీక్ష ఎప్పుడు జరిగింది. నియామకాలు ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడో ఇచ్చామో తేదీలు ఉన్నాయి. స్టాఫ్ నర్సులకు 2022 డిసెంబర్ 20న నోటిఫికేషన్ ఇచ్చి 2023 ఆగస్టులో పరీక్షలు నిర్వహించాం. సింగరేణి ఉద్యోగులకు 2022 జూన్‌లో నోటిఫికేషన్ ఇచ్చి అదే ఏడాది సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహించాం. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ ఇచ్చాం. 2022 ఆగస్టులో ప్రిలిమ్స్, 2023 జనవరిలో ఫిజికల్ టెస్టులు, 2023 ఏప్రిల్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించాం. ఇవన్నీ కలిపి 30 వేల ఉద్యోగాలు మేం ఇచ్చాం మేం ఇచ్చాం అంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షలు పూర్తయ్యాయి. ఇప్పుడు వీరు నియామక ప్రతాలు ఇచ్చారు. ప్రజలను, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించిన మీ మీద ఛార్జిషీటు వేయాలి. జాబుల జాతర బదులు అబద్దాల జాతర నడుస్తుంది. ఇంట్లో ఉన్న క్యాలెండర్ మరో నాలుగు నెలల్లో మారిపోతది కానీ జాబ్ క్యాలెండర్ అత్త లేదు.. పత్త లేదు అని కేటీఆర్ విమర్శించారు. అశోక్‌నగర్‌లో ఏ ఒక్క యువతి, యువకుడు అయినా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క ఉద్యోగం వచ్చిందని చెప్పినా.. అక్కడే నేను రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటాను. కొత్తగా ఉద్యోగాలు ఇచ్చారని ఎవరైనా చెబితే అక్కడే ఉన్న సిటీ సెంట్రల్ లైబ్రరీలో మా పార్టీ తరపున లక్షలాది యువకులతో సీఎం, డిప్యూటీ సీఎంకు పౌర సన్మానం చేయిస్తానని కేటీఆర్ తెలిపారు. గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

సూర్య వాస్తవం

చెన్నూరు జూలై 31:- కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతానని, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని కమలాపురం మాజీ శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, బుధవారం సాయంత్రం ఆయన మండలంలోని కొండపేట గ్రామంలో వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు, ఈ ఆత్మీయ సమావేశంలో ఆయన వైయస్ఆర్సీపీ నాయకులను, కార్యకర్తలను పేరుపేరునా పిలుస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, కార్యకర్తలు, నాయకులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని, అందరికీ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నిర్మోహమాటంగా తన వద్దకు వచ్చి చెప్పాలని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు, ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యులేనని ఏ సమస్య ఉన్న తనకు చెప్పాలని, అలా కాకుండా మీలో మీరే ఆ సమస్యను దాచుకుంటే తనకెలా తెలుస్తుందని, సమస్య తనకు తెలిసిన వెంటనే ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు, కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి కట్టుగా ఉండాలని అప్పుడే ఏ సమస్య అయినా సాధించుకునే మనోధైర్యం కలుగుతుందని ఆయన కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోతొక్కి వ్యక్తిగత దూషణలకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు మంచి పద్ధతి కాదని ప్రజలకు ఏవైతే హామీ ఇచ్చారో వాటన్నింటిని నెరవేర్చాలని ఆయన ఈ సందర్భంగా తెలుగు దేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది, అనంతరం కార్యకర్తలు, నాయకులు ఎం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి తమ సమస్యలను చెప్పుకోవడం జరిగింది, వారందరి సమస్యలను సావధానంగా విన్న రవీంద్రనాథ్ రెడ్డి ప్రతి ఒక్కరికి తానున్నాను అంటూ కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైయస్సార్ సిపి మహిళా నాయకురాలు భాగ్యమ్మ, ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..



## ఎమ్మెల్సీ కవితకు మళ్ళీ నిరాశే

న్యూ ఢిల్లీ సూర్యవాస్తవం :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బుధవారం మరోసారి నిరాశ ఎదురైంది. ఈ స్కామ్‌కు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణ లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ,అరెస్ట్ చేసిన కేసులో కవిత



జ్యుడిషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు మరోసారి పొడిగించింది. ఆగస్ట్ 13 వరకు జ్యూడిషి యల్ రిమాండ్ పొడిగిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఇవాళ్టితో కవిత జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను న్యాయస్థానంలో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నదని.. ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించా లని ఈడీ తరుపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవితకు మరో 14 రోజుల జ్యుడిషి యల్ రిమాండ్ విధించింది.

## లోవోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న పందికోన రైతులు

పత్తికొండ టౌన్ ,( సూర్య వాస్తవం):

పందికోన గ్రామానికి చెందిన 80 మంది రైతులు గత కొంతకాలంగా వ్యవసాయం చేసుకుంటున్నారు.వారు బోర్లు మీద ఆధారపడి చేస్తున్నామని



పత్తికొండ సబ్‌స్టేషన్ నుంచి కరెంటు సప్లై అవుతున్న. మా బోర్లకు లో వోల్టేజ్ ప్రాబ్లంతో ఇబ్బంది పడుతున్నామని వారు తెలిపారు. సరైన సమయంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. కర పందికోన సబ్ స్టేషన్ నుండి కరెంటు కనెక్షన్ ఇవ్వాలని కోరరు. గత సంవత్సరంలో ఏఈ కి ఇదే విషయం తెలియపరచిన ఆయన పట్టించుకున్న పాపాన పోలేదని అందుకని తక్షణమే స్పందించి మాకు న్యాయం చేయాలని పత్తికొండ ఏ.ఈ నీ కోరుకున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలు ఆందోళన ....

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):

పనిచేసిన 9 వారాలకు సంబంధించిన వేతనాలు చెల్లించలేదని పత్తికొండ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలు ఆందోళన చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేసిన 9 వారాలకు సంబంధించిన వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ఈ




సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే వ్యవసాయ కూలీల జీవనం దుర్భరంగా మారుతుందన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా ఆయా అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో క్షేత్రస్థాయి సహాయకులను మార్చడంతో వారి సేవలను పూర్తిగా వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్ తాలూకా కార్యదర్శి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తి అరెస్ట్

### నాటు తుపాకీ, కొడవలి స్వాధీనం

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

తుపాకీతో కాల్పులు, కొడవలితో దాడి చేసిన నిందితున్ని బుధవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ ప్రసాద్ రెడ్డి అరెస్టు వివరాలను వెల్లడించారు.



డిఎస్పీ తెలిపిన వివరాల మేరకు మదనపల్లె మండలం, వలస పల్లె పంచాయతీ అరవవాండ్ల పల్లెకు చెందిన లక్ష్మయ్య కుమారుడు దివాకర్ అన్న పురుషోత్తం లకు కొద్ది కాలంగా ఆస్థి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో పాత కక్షలు మనసులో పెట్టుకున్న దివాకర్ 28వ తేది ఆదివారం రాత్రి స్థానిక నవోదయ పాఠశాల వద్ద అన్నా వదినలతో గొడవ పెట్టుకున్నాడు. ఈ సమయంలో వదిన రెడ్డమ్మ తమ్ముడు రెడ్డి ప్రవీణ్ పై నాటు తుపాకీ తో కాల్పులు జరపడంతో అతని కాలులోకి రవ్వలు దూసుకెళ్లి గాయపడ్డాడు. అడ్డుకున్న ఆనంద్ అనే వ్యక్తిపై కొడవలి దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన బాధితులను స్థానిక సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితుడు దివాకర్ (29)ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శేఖర్, ఎస్సై రవికుమార్, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

### అదే కేసులో మరొక వ్యక్తిపై హత్యాయత్నం చేసినందుకు మరో ఏడేళ్ల జైలు..రూ. 4 వేల అపరాధం..

### మదనపల్లె రెండవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అబ్రహం సంచలన తీర్పు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

కేరళ రాష్ట్ర కార్మికున్ని కత్తితో పొడచి హత్య చేసి, అడ్డొచ్చిన మరొక వ్యక్తిని కత్తితో దాడి చేసిన గాయపరచిన కేసులో నిందితునికి మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి బందెల అబ్రహాం జీవిత ఖైదు విధిస్తూ బుధవారం సంచలన తీర్పు చెప్పారు. ఏపీపీ జయ నారాయణరెడ్డి, టూ టౌన్ సీఐ యువరాజ్, ఎస్ఐ వెంకట సుబ్బయ్యలు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణం, భాగ్యలక్ష్మి రైస్ మిల్లు ఆవరణలో తయారు చేస్తున్న టైర్ల రిబెల్ట్ కంపెనీలో పని చేయడానికి వచ్చిన కేరళ రాష్ట్రం, త్రిసూర్ జిల్లా, మడెకేరా గ్రామానికి చెందిన మణికంఠ ను అతి దారుణంగా పొడిచి మరో వ్యక్తి పై కత్తితో దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డ నిందితుడు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం, గోసుల కురపల్లి కు చెందిన వంకర సుబ్రహ్మణ్యం (36) కార్మికుడు మణికంఠన్, మరో వ్యక్తి రాజేష్ ను 2016 ఆగస్టు 8 రాత్రి ఏడు గంటలకు వంకర సుబ్రహ్మణ్యం కత్తితో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటనలో మణికంఠం అక్కడి కక్కడే దుర్మరణం చెందగా, రాజేష్ ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అప్పటి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



కేసు పూర్వాపరాలను విచారించిన మదనపల్లె రెండవ ఏడిజే న్యాయమూర్తి బందెల అబ్రహం నేరం రుజువు కావడంతో నిందితుడు వంకర సుబ్రహ్మణ్యం కు జీవిత ఖైదు, మరొక వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడి నందుకు మరో ఏడేళ్ల జైలు, రూ. నాలుగు వేల రూపాయల అపరాధం విధిస్తూ మదనపల్లె రెండవ జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి బందెల అబ్రహం సంచలన తీర్పు చెప్పారు. నిందితున్ని మదనపల్లి రెండవ పట్టణ ఏ ఎస్ ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి, కోర్టు కానిస్టేబుల్ రుసేంద్ర, నరసింహులు నిందితున్ని స్థానిక సబ్ జైలుకు తరలించారు.

## బిటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య..

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

ఉరేసుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మదనపల్లెలో బుధవారం వెలుగు చూసింది. మృతుడి కుటుంబ సభ్యులు తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట మండలం, రామిగానిపల్లికి చెందిన మధుసూదనరెడ్డికి ఒక్కగానొక్క కొడుకు నవీన్ కుమార్(19) తిరుపతిలోని ఓ ప్రయివేట్ కళాశాలలో బీటెక్ చదువు తున్నాడు. ఇటీవల వెలువడిన మొదటి సంవత్సరం బీటెక్ ఫలితాల్లో రెండు సబ్జక్టులు ఫైయిలయ్యాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై తిరుపతి కళాశాల నుండి మంగళవారం సాయంత్రం ఇంటికి బయల్దేరాడు. మార్గమద్యంలోని మదనపల్లె మండలం సీటీఎం లో బస్సు దిగి అంగళ్ళు రోడ్డులో కొంచెం దూరం వెళ్లి రాత్రి 8:30 తల్లిదండ్రులకు ఫోన్ చేసాడు. కాలేజీ లో చెప్పే పాఠాలు తనకు సరగా అర్థం కావడం లేదని, దీంతో రెండు సబ్జెక్టు లు ఫెయిలయ్యానని బాధపడ్డాడు. అధ్యాపకులు సరిగా పాఠాలు అర్థమయ్యేలా చెప్పడం లేదని ఇక నేను అక్కడ చదవలేనట్టు సెల్ఫోన్లో తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన తరువాత మళ్లీ మాట్లాడుతానని ఫోన్ పెట్టేశాడు. ఇంతలో ఏమాలోచించాడో ఏమో క్షణికావేశంలో రోడ్డు పక్కన ఉన్న చింత చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. ఉదయాన్నే గమనించిన స్థానికులు మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె సర్వజన బోధనాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.



## పరిశ్రమ-విద్యాపరమైన భాగస్వామ్యంను పెంపొందించడమే లక్ష్యం

గోరంట్ల, సూర్య వాస్తవం:

పరిశ్రమ-విద్యాపరమైన భాగస్వామ్యం ను పెంపొందించడమే లక్ష్యంగా పెంచుతుందన్నారు,ఈ భాగస్వామ్యం విశ్వవిద్యాలయం యొక్క ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తుందన్నారు, విద్యార్థులు మరియు





వినూత్న స్టార్టప్ అని ప్రో వైస్-ఛాన్సలర్ డాక్టర్ అనురాధ ధర్ తెలిపారు,మండలంలోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) పూర్వ విద్యార్థులచే స్థాపించబడిన ఒక వినూత్న స్టార్టప్ అయిన నెక్స్ట్ వేవ్‌తో సహకారాన్ని ప్రకటించడానికి శ్రీకారం చుట్టారన్నారు, ఈ సహకారం పరిశ్రమ-విద్యాపరమైన భాగస్వామ్యాలను లక్ష్యంగా చేసుకుంది, ఇది ఈ ప్రాంతంలో సాంకేతిక పురోగతులు మరియు వ్యవస్థాపక వృద్ధిని అధ్యాపకులకు అత్యాధునిక వనరులు మరియు వాస్తవ-ప్రపంచ పరిశ్రమ అనుభవానికి ప్రాప్యతను అందిస్తుందన్నారు,బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీతో కలిసి పని చేయడం మరియు తదుపరి తరం ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకుల అభివృద్ధికి తోడ్పడటం మాకు గర్వకారణం అని నెక్స్ట్ వేవ్ అని ఆశాభావం వ్యక్తంచేశారు, సంస్థలకు మరియు విస్తృత సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఫలవంతమైన భాగస్వామ్యానికి నాందిగా ఈ సమావేశం నిర్వహించారు.

## రైల్వేకోడూరు మండలంలో మొబైల్ గాంబ్లింగ్ జోరు...

### –చితికి పోతున్న కొంతమంది బతుకులు,

రైల్వేకోడూరు సూర్య వాస్తవం: రైల్వే కోడూరు మండలంలో భారీగా మొబైల్ గ్యాంబ్లింగ్ విచ్చలవిడిగా సాగుతుందని పట్టణంలో జోరుగా ప్రచారంలో ఉంది. రెండు రోజుల క్రితం అనంతరాజుపేట ఎస్టి గ్రామ పరిధిలో మొబైల్ గ్యాంబ్లింగ్ ఆడుతున్న కొంతమందిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. అయితే అందులో పెద్ద పేకాటే జరిగిందని నగదు కూడా భారీగా పెద్ద ఎత్తున దొరికిందని కూడా పట్టణంలో జోరుగా ఊపందుకుంది. రైల్వేకోడూరు మండలంలో శెట్టిగుంట, అనంతరాజుపేట, రాఘవరాజుపురం, కేఆర్ కండ్రిక తదితర ప్రాంతాలలో ఉదయం 10 నుండి సాయంకాలం ఐదు గంటల వరకు పేకాట ముమ్మరంగా జరుగుతుందని దీనిని నియంత్రించే వారే లేరా అన్న ప్రచారం ప్రజల్లో సాగుతుంది. ముఖ్యంగా పేకాట ఆడుతున్న కొంతమంది ఆర్థికంగా చాలా వరకు దెబ్బతినిపోయి ఊర్లు వదిలి పారిపోయారని ప్రచారం మండలంలో భారీగానే ఉన్నాయి.ఈ మొబైల్ గ్యాంబ్లింగ్ పట్ల గట్టిగా పోలీసు ఉన్నత అధికారులు చొరవ చూపితే ఎంతోమంది బడానేతలు పట్టుబడే అవకాశం మెండుగా ఉంది. ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం రైల్వే కోడూరు లోని పైన తెలిపిన ప్రాంతాలలో దృష్టి సారిస్తే పేకాట నిందితులు దొరికే అవకాశాలు మెండుగా ఉన్నాయి

## బుర్రకథ మరియు జానపద రాష్ట్ర అవార్డు గ్రహీత బండారు ఆంజనేయులు మృతి

మైదుకూరు, సూర్య వాస్తవం:

మైదుకూరు మండలం గంజికుంట పంచాయతీ ఉత్సలవరం గ్రామ లో ప్రముఖ బుర్రకథ మరియు జానపద ప్రభుత్వ రాష్ట్ర అవార్డు గ్రహీత బండారు ఆంజనేయులు బుధవారం నాడు ఉదయం 9 గంటల సమయంలో హార్ట్ ఎటాక్ తో మృత్యువాత పడ్డారు. ఈయన సంక్రాంతి సంబరాలు గండికోట ఉత్సవాలు ఉగాది పురస్కారాలు కృష్ణ పుష్కరాలు ఎంబీసీ పిచ్చిగుంట్ల కళోత్సవం మరియు ఆల్ ఇండియా రేడియో ఆర్టిస్ట్ తదితర కళా ఉత్సవాలలో అవార్డులు సొంతం చేసుకున్న ఒక గొప్ప కళ తపస్వి బండారు ఆంజనేయులు. బండారు ఆంజనేయులు నందమూరి తారక రామారావు టిడిపి స్థాపించినప్పటి నుండి ఆయనపై అభిమానంతో పార్టీ కార్యక్రమాలలో పాల్గొనటం 2024 లో టిడిపి పార్టీ గెలుపులో గంజికుంట పంచాయతీ ఉత్సలవరం గ్రామంలో కీలక పాత్ర పోషించడం జరిగింది.



## నూతన బేకరిని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్

గోరంట్ల, సూర్య వాస్తవం:

గోరంట్ల పట్టణంలోని వెంకటేశాచారి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర స్విట్స్ అండ్ కేక్ హౌస్ ను బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు





జి.యం.శేఖర్ స్వామి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు, బేకరి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియ చేసారు, ఈ సంధర్భంగా జిఎం శేఖర్ ను పెద్దలను బేకరి వారు సన్మానించారు, ఈ కార్యక్రమంలో జి.యం.సురేష్ స్వామి, ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, అశోక్, నరేష్, లక్ష్మి దేవమ్మ, ముంతాజ్ బేగం, రామంజమ్మ, షబ్బీర్, లక్ష్మి నారయణ, వెంకటా చలం, శంకర్, నాగరాజు, కొర్రు ఆంజనేయులు, కళ్యాణ్, ఉత్తప్ప,మరియు ఎంపిటిసి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాసశివరాత్రి ఎంతో పవిత్రమైనది

ప్రతి మాసంలో పవిత్రమైన కృష్ణ పక్షంలోని చతుర్దశి రోజున మాస శివరాత్రిగా జరుపుకుంటారు. ఈ పండుగ శివయ్యకు అంకితం చేయబడింది. శివపార్వతులను ఆరాధించడం, శివరాత్రి రోజున ఉపవాసం చేయడం వలన భక్తులు ఆది దంపతుల నుంచి ప్రత్యేక ఆశీర్వాదాలను పొందుతారని నమ్మకం. అందువల్ల శివపార్వతుల అనుగ్రహం పొందడానికి భక్తులు మాస శివరాత్రిన ప్రత్యేక పూజలు చేస్తారు. రోజంతా ఉపవాసం ఉంటారు. ఈ ఏడాది ఆషాఢ మాస శివరాత్రి ఆగస్టు 2వ తేదీన వచ్చింది. మాస శివరాత్రి ఉపవాసం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. ఈ రోజున ముఖ్యంగా అవివాహితులు శివపార్వతులను వివాహం జరగాలనే కోరికతో పూజిస్తారు. అఖండ సౌభాగ్యం, సంతానం కలగాలని కోరుకుంటూ ఈ ఉపవాసం పాటిస్తారు. ఈ రోజున ఉపవాసం ఉన్న భక్తులకు సుఖం, శాంతి, సౌభాగ్యం లభిస్తాయి. ఈ ప్రత్యేక వ్రతానికి కొన్ని ముఖ్యమైన నియమాలు పాటించాలి. ఆషాడ మాస శివరాత్రి వ్రతాన్ని పాటిస్తున్నట్లయితే.. ఈ రోజున ఏ పనులు తప్పకుండా చేయాలి.

## మినీ గోకులాలకు దరఖాస్తు చేసుకోండి

నల్లచెరువు, సూర్య వాస్తవం:

ఉపాధి హామీ పథకం ద్వారా గోకులాల నిర్మాణాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని మండల పశువైద్యాధికారి మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పశువుల కాపరులకు మినీ గోకులాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆదేశానుసారం 2,4,6 ఆవులు గల రైతుకు గోకులం నిర్మాణానికి రూ.1లక్ష 15వేలు,1 లక్ష 85వేలు,2 లక్షల 30వేలు చెల్లిస్తుందన్నారు.దీనికిగాను రైతులు తమ వంతు కింద డీడీల రూపంలో రూ.11500, రూ.18500,రూ. 23000 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం అర్హులను పరిశీలించి మినీ గోకులం షెడ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గొర్రెలు,మేకల,కోళ్ల షెడ్డకు 70% ప్రభుత్వం భరించి షడ్లను మంజూరు చేస్తుందని తెలిపారు.30% రైతు వాటా కింద ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని పొందాలనుకున్నవారు తమ తమ పరిధిలోని సచివాలయం ఏ హెచ్ ఓ సిబ్బందిని సంప్రదించి అప్లికేషన్ ఫామ్ ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల పాడి పశువుల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట నుంచి కెనాల్‌కు నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే పుత్త

చెన్నూరు, సూర్య వాస్తవం: వల్లూరు మండలం ఆది నిమ్మాయ పల్లె వద్ద పెన్నా నదిపై నిర్మించిన ఆనకట్ట నుంచి కడప చెన్నూరు కేసీ కాలువలకు నీటిని కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి గురువారం ఉదయం 9 గంటలకు విడుదల చేయనున్నట్లు చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. కల్లూరు విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు, బుధవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు వరి పంట సాగు చేసేందుకు కడప, చెన్నూరు పరిధిలో కేసీ కెనాల్ ఆయకట్టు క్రింద రైతులువరి సాగుచేసేందుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, అలాగే ఉదయం 10 గంటలకు చెన్నూరు కొత్త రోడ్డు. లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు..



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సులు

నార్పల సూర్య వాస్తవం:

నార్పల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 01నుండి 07వరకు నిర్వహిస్తమని సిడిపిఓ భారతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలైన నార్పల, పుట్లూరు, యల్లనూరు మండల కేంద్రాలలో, మూడు



మండలాలలోని 164 అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఊరేగింపులు (ర్యాలీలు) సమావేశాలు, వైద్యశాలలో తనిఖీలు , గృహ సందర్శనలు నిర్వహిస్తామన్నరు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వటం. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వడం. ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. తల్లి ముర్రుపాల వలన ప్రయోజనాలు, తల్లిపాల వలన తల్లికి బిడ్డకి కలుగు ప్రయోజనాలనువివరిస్తారని, పోత పాల వల్ల కలిగే నష్టాలను పరిశుభ్రత గురించి పోషక ఆహారంపై అపోహలను నివృత్తి చేస్తామన్నారు. వైద్యశాలలోనే ప్రసవాలు గురించి వివరించడం జరుగుతుందని సిడిపిఓ భారతి తెలిపారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కలిసిన డిఎంహెచ్ఓ

అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం):

నిన్నటి రోజున అనంతపురం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల



కేశవ్ ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డాక్టర్ ఈ బి దేవి డి ఎం అండ్ హెచ్ వో

అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం)

అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్. మరియు శ్రీనివాసనగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య





శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తనిఖీ చేయడం జరిగింది .
ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న ఓపి సేవలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ను మరియు అన్ని రకాల వైద్య సేవల రికార్డ్స్ పరిశీలించడం జరిగింది.
వైద్య అధికారి మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని, పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు ఆదేశాలు చేయడం జరిగింది, పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని రకాల రెసిడెన్షియల్ సందర్శించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, అలాగే అనంత ప్లాంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా మొక్కలు పెంచాలని వైద్య అధికారి డా జావీద్ మరియు , ఇతర సిబ్బందిని ఆదేశించారు..

## బాలికలకు అట్టలు, సేష్టనరి సామాగ్రి పంపిణీ

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు పట్టణ పరిధిలోని తెలుగు కాలనీలో ఉన్న కస్తుర్భాగాంధీ బాలికల విద్యాలయంలోని పదోతరగతి , ఇంటర్ చదువుతున్న 94 మంది బాలికలకు బుధవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అట్టలు, సేష్టనరి సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆత్మీయురాలైన బిజివేముల ఉమా మహేశ్వరి కూతురు ఆరాధ్య పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేశామన్నారు. బాలికలు ఆత్మవిశ్వాసం, మనోధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. చిన్ననాటి నుంచే నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు. అనంతరం మాక్ డ్రిల్ చేసేందుకు అవసరమైన ఒక డ్రమ్ము ను కూడా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, రెజీనా, మహబూబ్ బీ, హరిత, నజ్మా సుల్తానా, శివ లక్ష్మి, సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాస రెడ్డి, టి. వెంకట సురేష్, కేతన శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

### ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోండి....
### పదవీ విరమణ పొందిన ఎస్సై దంపతులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం
### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన ఎస్సై నాగరాజు ని శాలువా,పులమాలలతో ఘనంగా సన్మానించారు ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.పదవీ విరమణ పొందాక శేష జీవితాన్ని మంచి ఆరోగ్యంతో సుఖంగా గడపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలో పని చేస్తున్న ఎస్సై నాగరాజు పదవీ విరమణ పొందారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్సై దంపతులకు ఎస్పీ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం కోసం సుమారు మూడు నుంచీ నాలుగు దశాబ్దాలు పాటు సేవలందించి మీ జీవితాలను పునీతం చేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ముదావహమన్నారు. పోలీసుశాఖలో చిన్న ఉద్యోగంతో జీవితం ప్రారంభించి ఎస్. ఐ ఉద్యోగం వరకు ఎదగడం హర్షణీయమన్నారు. ఏ వ్యక్తి అయినా వృత్తిపరంగానైనా, వ్యక్తిగతంగానైనా రాణించాలంటే ఆయన వెనుక కుటుంబ సభ్యుల తోడ్పాటు తప్పనిసరి అన్నారు.






పదవీ విరమణ పొందినప్పటికీ ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని... జాప్యం లేకుండా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శేష జీవితంలో కూడా ఉల్లాసంగా జీవించేలా వాకింగ్ , తదితర అలవాట్లను పాటించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు దోహదపడాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్సై దంపతులకు సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సి.ఐ ఇందిర, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్, లక్ష్మినారాయణ, బి సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి జాబ్ నిరంతర కృషి

### -జిల్లా అధ్యక్షులు రాజా నరేశ్ కుమార్ యాదవ్

ఆదోని (సూర్య వాస్తవం):

జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదోని డివిజన్ మహాసభ విజయవంతం అయిన సందర్భంగా బుధవారం స్థానిక ఆర్%డ%బి అతిథి గృహంలో విజయోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజా నరేశ్ కుమార్ యాదవ్, సునీల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదోని డివిజన్ మహాసభ విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి జాప్ నిరంతర కృషి చేస్తుందన్నారు ఆదోని చరిత్రలో ఈ సభ చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా జరిగిందన్నారు.
జాప్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పూర్తి బలోపేతంగా జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని వారు తెలిపారు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి తదితర అత్యవసర ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు అసోసియేషన్ జర్నలిస్టుల వెన్నంటే ఉంటుందన్నారు. ఇటువంటి మహ సభలు జిల్లాలో మరెన్నో జరగాల్సి ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో జాబ్ సభ్యత్వం రెండవ స్థానాన్ని చేరుకుందన్నారు. అన్ని మండలాల్లోనూ బలోపేతంగా జాప్ తయారవుతుందని అనతి కాలంలోనే జాప్ జిల్లాలో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. జర్నలిస్టులకు వెన్నంటే ఉండి వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి జాబ్ నిరంతర కృషి చేస్తుందని వారు తెలిపారు.



అనంతరం వారు ఆదోని పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా నాగరాజు, మహేష్ ప్రధాన కార్యదర్శిగా విరూపాక్షి రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కన్నా రాజశేఖర్ కోశాధికారిగా ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రంగన్న తో పాటు సభ్యులుగా కిరణ్ బాబు, ధనుంజయ తదితరులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు

## బాల్య వివాహాలతో భవిత ప్రశ్నార్థకం

### ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి

రాయదుర్గం (సూర్య వాస్తవం):

బాల్య వివాహాలతో బాలల భవిత ప్రశ్నార్థకం కానుందని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీ.ఎన్.శ్రీదేవి హెచ్చరించారు. రాయదుర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి విచారించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ...అమ్మాయిలకు 21 ఏళ్లు, అబ్బాయిలకు 23 ఏళ్లు వచ్చాకే పెళ్లి చేయాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలు కూడా ప్రేమ, దోమ అని మోసపోకుండా బుద్ధిగా చదువుకొని జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లి గురించి ఆలోచించాలని కోరారు. సినిమాలు, సెల్ ఫోన్ల పిచ్చిలో పడి నిర్దేశిత వయస్సుకంటే ముందే పెళ్లి చేసుకుంటే చేజేతులా జీవితాలను నాశనం చేసుకున్న వారవుతారని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేసినా, చేసుకున్నా, ప్రోత్సహించినా నేరమని, అటువంటి వారిపై ల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గృహ హింస నిరోధక విభాగం సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి మాట్లాడుతూ...పోక్సో కేసులు, మహిళా చట్టాల గురించి వివరించారు. ఐసీపీఎస్ సోషల్ వర్కర్ టి.వెంకట కుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఈశ్వరమ్మ, సఖి-వన్ స్టాప్ సఖి సెంటర్ మేనేజర్ శాంతామణి, కస్తూర్బా




ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ అల్లాబకష్, డిప్యూటీ తహసీల్దార్ రఘు, ఎంఈఓ వెంకట రమేష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి దాతృత్వానికి ధన్యవాదాలు

హిందూపురం టౌన్ జులై 31 (సూర్య వాస్తవం)

హిందూపురం పట్టణంలో జర్నలిస్టులపై ఎంతో గౌరవంతో ముందుకు వచ్చిన రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి సహకారంతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) చేయించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్న జర్నలిస్టులు వార్తలు సేకరించే క్రమంలో వారి కృషి ఎంతో అభినందనీయం అయితే ఏదైనా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే నా గొప్ప ఆలోచనతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ ను చేయించాలని నిర్ణయించుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ ఇన్సూరెన్స్ ను ఐదు సంవత్సరాలు పాటు నేనే స్వయంగా నగదును చెల్లిస్తానని రెడ్డి చేసే అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ రెడ్డికి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు ప్రకాష్ ఉపాధ్యక్షులు రమేష్ అల్లిపిరా రమేష్, సలహాదారులు సురేష్ రెడ్డి ప్రధాన కార్యనిర్వాహక అధ్యక్షులు షబ్బీర్ సహాయ కార్యదర్శులు రాజేష్ ,చరణ్ జబీబుల్లా కమిటీ నెంబర్లు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మురళి తోపాటు డి.ఓ.పి.ఎల్.ఐ నరసింహమూర్తి, డి జి.ఎస్.బి.పి.ఎం.ఎస్ నాగరాజు రావు మౌలాలి,నాగమణి,హరి లింగేశ్వర్ సురేఖ తేజస్విని తిప్పేస్వామి పాల్గొన్నారు.



## జెడ్పీ ఉద్యోగినికి సన్మానం

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురంలోని జెడ్పీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన పద్మావతి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఆమెను పూలమాలలు, శాలువలతో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఇంచార్జ్ సీఈఓ ప్రభాకర్ రావు,డిప్యూటీ సీఈఓ లాలితాబాయి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డయాలసిస్ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి జులై 31 సూర్య వాస్తవం

కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం నూతనంగా వచ్చిన 4 డయాలసిస్ యంత్రాలను ఏ ఆర్ టి సెంటర్లో సిడి 4 కౌంటింగ్ యంత్రాలను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా ఈ యంత్రాలను ప్రారంభించామన్నారు. కదిరి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధికి తమ స్వసక్తులు పనిచేస్తామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలతో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ







లక్ష్యమన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ హుస్సేన్,సత్యసాయి జిల్లా పీహెచ్ఓ డాక్టర్ తిపేంద్ర నాయక్, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్,మహిళా నాయకురాలు పర్వీన్ భాను,బిజెపి నాయకులు కేశవరెడ్డి,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ఎస్సీ నిరుద్యోగ యువతి యువకులకు డీఎస్సీ, గ్రూప్ 2 శిక్షణ తరగతులు ఇవ్వాలి"

అనంతపురం జూలై 31 టౌన్ సూర్య వాస్తవం

అనంతపురం జిల్లాలో ఎస్సీ యువకులకు ఇటీవల విడుదలైన నోటిఫికేషన్లు కు కోచింగ్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఈరోజు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కూసుబు కొరారి. మేడం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
డీఎస్సీ, టెట్, గ్రూప్ టు నోటిఫికేషన్లు విడుదల సందర్భంగా. ఎస్సీ ఎస్టీ యువకులు ఆర్థికంగా స్తోమత లేని నిరుద్యోగులు కోచింగ్ కూడా తీసుకోలేకున్న పరిస్థితుల్లో ఉన్నారు కావున ప్రభుత్వం వారు వెంటనే చర్యలు తీసుకునే విధంగా నిరుద్యోగులకు న్యాయం చేయాలని,ఎస్సీ ఎస్టీ యువకులకు స్టడీ మెటీరియల్ ఇవ్వాలనిలేదా ప్రైవేట్



కోచింగ్ సెంటర్లకు రెఫర్ చేయాలని డీ డి గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనీటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి. మీనుగ రామాంజనేయులు ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు. మనోజ్ కుమార్ ఎంఎస్ఎఫ్ నాయకులు. విద్యార్థులు నరసింహులు. శివ. రాజేశ్వరి, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 2న రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

చెన్నూరు సూర్య వాస్తవం:



మండల కేంద్రమైన చెన్నూరు పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరిదేవి అమ్మవారికి ఆగస్టు రెండవ తేదీ ఆదివారం మహిళలు, భక్తులు చీరెసారె సమర్పించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలియజేశారు, ఆదివారం ఉదయం 8 గంటలకు సరస్వతి నగర్లో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్దకు అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు,పండ్లు గాజులు, కాయకర్పూరంతోపాటు చీర జాకెట్ తో భక్తులు మహిళలు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు ఉదయం చేరుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు, వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి ఉదయం 9 గంటలకు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా కొత్త రోడ్డు. భవాని నగర్, మెయిన్ రోడ్, నాగల కట్ట వీధి, పడమట వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చౌడేశ్వరిదేవి ఆలయంవరకు ఊరేగింపు కొనసాగుతుందని అనంతరం మహిళలు భక్తులు తెచ్చిన చీరె సారెను అమ్మవారికి సమర్పించడం జరుగుతుందని వారు తెలియజేశారు, అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కిరాణా షాపులో చోరీకి యత్నం

సిద్దవటం సూర్యవాస్తవం :

సిద్దవటం మండలంలోని మాధవరం-1 పంచాయతీ కడప-చెన్నై జాతీయ రహదారి రామకృష్ణాపురంలోని గంగమ్మ గుడి సమీపంలో, కిరాణా షాపులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరీ యత్నానికి ప్రయత్నించినట్లు షాపు యజమాని చల్లా పెంచలయ్య అన్నారు. ఉదయం



షాపు తెరవడానికి ప్రయత్నించగా తాళాలు పగలగొట్టి ఉందన్నారు. తాళం గట్టిగా ఉండటంతో చివరి వరకు ప్రయత్నించి ప్రజలు అప్రమత్తమవుతారని గ్రహించి తిరిగి వెళ్ళిపోయినట్లు పెంచలయ్య తెలిపారు.

## బద్వేల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

బద్వేలు సూర్యవాస్తవం

బద్వేల్ అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లను బుధవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించి, నూతనంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహితపై అవగాహన





పెంపొందించుకోవాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ పోలీసులను ఆదేశించారు.

## 7421 మందికి పింఛన్ల పంపిణీ

### ఫూఊ- ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ

దువ్వూరు, సూర్య వాస్తవం :

దువ్వూరు మండల పరిధిలోని 15హొ సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాలలో 7,421 మందికి పింఛన్లు పంపిణీ చేసున్నట్లు తెలిపారు. ఈ మేరకు పింఛన్ సొమ్ము మొత్తంహొ 3,11,30,000 రూపాయలు



మంజూరైనట్లు ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ తెలిపారు. బుధవారం ఎంపీడీవో సుగుణశ్రీ తన కార్యాలయంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు ఒకటో తేదీన నేడు ఉదయం 6 గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయునట్లు తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు సచివాలయ సిబ్బంది నేడుగురువారం ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. బుధవారం నగదును డ్రా చేసి సచివాలయ సిబ్బందికి అందించినట్లు ఆమె తెలిపారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలో గాను 7,421మంది పింఛన్దారులు ఉన్నారని ఆమె తెలిపారు. నేడు పింఛన్ తీసుకొని వారుశుక్రవారం కూడా ఇస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది పింఛన్లు అందజేస్తారని ఎంపీడీవో తెలిపారు. పింఛన్ పంపిణీలు ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు.

## కౌలు రైతు మృతిపై విచారణ

సిద్దవటం సూర్యవాస్తవం

సిద్ధవటం మండలంలోని శాఖరాజుపల్లి గ్రామపంచాయితీ పరిధిలోకి బాపనపల్లెకు చెందిన కౌలు రైతు ఏటూరి పిచ్చయ్య (57) మృతిపై



బుధవారం విచారించినట్లు మాధవరం పిహెచ్సీ వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ తాను వైద్య బృందముతో కలిసి బాపనపల్లె వెళ్ళి మృతుని ఇంటి వద్దకు వెళ్ళి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణలో మృతుడు పిచ్చయ్య పొలం పనుల నిమిత్తం ఉదయాన్నే వెళ్ళినట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారన్నారు. పొలంలో కలుపు మొక్కలు తీస్తుండగా తేలుకాటుకు గురియై చికిత్స నిమిత్తం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి చికిత్స తీసికొని మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రిలో అదే రోజు చేరడం జరిగిందని తెలిపారన్నారు. 8 రోజుల పాటు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారని వైద్యాధికారి వివరించారు.

# టీడీపీకి జై కొడుతున్న వైసీపీ ఎమ్మెల్సీలు

కడప బ్యూరో సూర్యవాస్తవం

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సూక్తిని వైసీపీ ఎమ్మెల్సీలు పాటిస్తున్నారా? ప్రతిపక్ష పార్టీలో కొనసాగలేక.. అధికార పార్టీ వైపు చూస్తున్నారా? మంత్రి లోకేశ్తో శాసనమండలి వైఎస్ చైర్పర్సన్ కియా ఖానం భేటీ దేనికి సంకేతం శా% గతంలో మంత్రి ఫరూకన్ను కలిసిన జకియా ఖానం.. టీడీపీకి దగ్గరవుతున్నారా? అనే అనుమానాలకు బీజం వేశారు. ఇప్పుడు టీడీపీ యువనేత లోకేశ్ను కలవడంతో ఆమెకు రూట్ క్లియర్ అయిందంటున్నారు. జకియా ఒక్కరే కాదు మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలు ఆమె తోవలోనే నడుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**శాసనమండలిలో వైసీపీకి షాక్ తగిలే పరిస్థితులు..!**

శాసనమండలిలో వైసీపీకి షాక్ తగిలే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని వైసీపీ శాసనమండలి ద్వారా ప్రభుత్వంపై పోరాటానికి ప్రణాళికలు రచిస్తోంది. ఇదే సమయంలో ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు అధికార పార్టీకి దగ్గరవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. శాసనమండలి వైఎస్ చైర్మన్ జకియా ఖానం రెండు రోజుల కిందట మంత్రి నారా లోకేశ్ ను కలవడంతో ఈ ప్రచారం మరింత కుంది. గతంలో మైనార్టీ వ్యవహారాల మంత్రి ఫరూక్ తో భేటీ అయిన జకియా ఖానం అప్పట్లోనే టీడీపీలో చేరతారని ప్రచారానికి బీజం వేశారు. ఇప్పుడు లోకేశ్ ను కలవడంతో ఆమె టీడీపీలో చేరడం దాదాపు ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. జకియా తో పాటు మరికొందరు ఎమ్మెల్సీలు టీడీపీతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. ఐతే ఎమ్మెల్సీలను పార్టీలోకి తీసుకునే



విషయంలో సీఎం చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు.

**పార్టీ మారేందుకు మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలే ప్రధాన కారణం..!**

మైనార్టీ కోటాలో 2020 లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు జకియా ఖానం మహిళ, మైనార్టీ కావడంతో 2021లో ఆమెకు మండలి వైఎస్ చైర్మన్ పదవి అప్పగించారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు వైసీపీతో మంచి సంబంధాలే నెరిపిన జకియా ఖానం. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత మనసు మార్చుకున్నట్లు కనిపిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు మంత్రులను కలవడంతోపాటు కొందరు వైసీపీ బహిష్కరించిన శాసన మండలి సమావేశాలకు సైతం హాజరయ్యారు. దీంతో జకియా ఖానం పొలిటికల్ జర్నీపై అంతా ఫోకస్ చేస్తున్నారు.

**వైసీపీకి చెందిన రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డితో జకియా ఖానంకు విభేదాలు ఉన్నట్లు చెబుతున్నారు. శ్రీకాంత్ రెడ్డి ఆధిపత్యం**

వల్ల తను నియోజకవర్గంలో నామమాత్రంగా మిగిలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట జకియా ఖానం. పార్టీ మారేందుకు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి వ్యవహార శైలే ప్రధాన కారణంగా ఆరోపిస్తున్నారు.

**తిరిగి టీడీపీలోకి వచ్చేస్తామంటున్న వైసీపీలోకి వెళ్లిన ఎమ్మెల్సీలు..**

మండలి వైఎస్ చైర్పర్సన్ జకియాతోపాటు మరి కొంతమంది ఎమ్మెల్సీలు టీడీపీతో టచ్ ఉన్నట్లు చెబుతున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఇద్దరితో పాటు రాయలసీమకే చెందిన మైనార్టీ నేతలు కూడా టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నట్లు అమరావతిలో టాక్ వినిపిస్తోంది. ఐతే టీడీపీ నుంచి ఇంతవరకు ఎవరికీ గ్రీన్సిగ్నల్ రాలేదని అంటున్నారు. కానీ, మండలిలో వైసీపీకి మెజార్టీ ఉండటంతో ఆ పార్టీ నుంచి ఎమ్మెల్సీలను చేర్చుకోవాలనే ప్రతిపాదన టీడీపీ అధిష్టానం పరిశీలనలో ఉందంటున్నారు.

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

హైదరాబాద్,జూలై31(సూర్య వాస్తవం): తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్కు గ్రూప్1 ఉ ద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు.

# భూ మోసాలపై రెవెన్యూ సదస్సులు

### 90శాతం వినతులు భూ సమస్యలపైనే
### తహశీల్దార్ బదిలీలలో సమర్థులకే ప్రాధాన్యం
### గండికోట, కడప ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధం
### జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప జిల్లాలోని భూ మోసాలపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ లోని



వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బుధవారం మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. జిల్లాలో భూసమస్య అతి ప్రధానంగా ఉందన్నారు.

80 నుంచి 90 శాతం సమస్యలు భూ సమస్యలపైనే సమస్యల పరిష్కార వేదికలో తమ దృష్టికి తెస్తున్నారని అన్నారు. బద్వేలు, రాజంపేట డివిజన్లలో భూ సమస్య అధికంగా ఉందన్నారు. భూసమస్యలు అధికంగా ఉన్న మండలాల్లో నిష్పక్షపాతంగా యాక్టివ్ గా పనిచేసే సమర్థులకే తహశీల్దార్ బదిలలో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. భూములను కొనుగోలు చేసే టప్పుడు తప్పకుండా హద్దులు, విస్తీర్ణాన్ని సర్వే చేయించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ప్రభుత్వ భూములను అనుభవంలోకి తెచ్చేందుకు వారికి సహకరిస్తామన్నారు. రెవెన్యూలో జరుగుతున్న భూ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు మీడియా సిబ్బంది సలహాలు, సూచనలు తమకు అందించాలన్నారు. కడప జిల్లా చరిత్ర, సంస్కృతి, వైభవ ప్రాబవాలను చాటేలా గండికోట, కడపోత్సవాలను నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

## క్రీడలతోనే అంతర్జాతీయ ఖ్యాతి, శాసన సభ్యులు అరవ శ్రీధర్, సాయి వికాస్ రెడ్డి

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

క్రీడలతో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సంపాదించుకోవచ్చని రైల్వే కోడూరు శాసన సభ్యులుహొఅరవ శ్రీధర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానికహొపట్టణంలోని గౌరీ శంకర్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ద్వారా రైల్వే కోడూరు ఎస్ పీ కే స్పోర్ట్స్ అకాడమీ నుంచి విద్యార్థులు క్రీడలలో పాల్గొని ఉన్నత ప్రశంసాపత్రాలతో విజయం సాధించారని ఈ సందర్భంగా ప్రత్యేక





కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి జనసేన నాయకులు టీ నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విద్యార్థులు క్రీడలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అదేవిధంగా వివిధ రకాల ఉద్యోగాలకు క్రీడలు దోహదపడతాయని బాల్య దశ నుంచే విద్యార్థులు పూర్తిస్థాయిలో క్రీడలు పట్ల అవగాహన కలిగి ఉ ండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ ఎస్ వి కే స్పోర్ట్స్ మాస్టర్ శివాజీ కొండేటి వెంకటరమణ కోక్కంటి మహేష్, భూమి రెడ్డి, గౌరీ శంకర్ పాఠశాల అధినేత గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాసన సభ్యులు అరవ శ్రీధర్ ను, ముక్కా సాయి వికాస్ రెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ప్రొఫార్మాబి1 రిజిస్టర్, అసైన్డ్ భూముల రిజిస్టర్ ల పై విచారణ చేయాలి

### అసైన్డ్ భూముల అక్రమాలపై విచారణ చేపట్టి పేదలకు న్యాయం చేయాలి :పోతుగుం ట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం

రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాల య పరిధిలో ఉన్నటువంటి రాజంపేట, నందలూరు పుల్లంపేట, పెనగలూరు, రైల్వే కోడూరు ఓబులవారిపల్లి, సుండుపల్లి వీరబల్లి ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు మండలాల్లో నీ తాసిల్దార్ కార్యాలయాల్లో పని చేస్తున్నటువంటి రెవెన్యూ అధికారులు వైకాపా నాయకులకు తలలొగ్గి రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ భూములను అసైన్మెంట్ భూములను వారికి కట్టబెట్టారని దీంతో అర్హులైన పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెంటనే మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉన్నటువంటి ఇప్పటివరకు 8



విడతలుగా జరిగిన అసైన్డ్ భూముల పంపిణీ రిజిస్టర్లను వన్ బి అడంగలను ఇతర రికార్డులను ప్రొఫార్మా వన్ , ఆర్ ఎస్ ఆర్ రిజిస్టర్ లతో పోల్చి చూసి పకడ్బందీగా విచారణ చేపడితే అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నిధియా దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా భూ అక్రమాలపై ఇటీవల పత్రికల్లో వెలువడిన క్లిప్పింగులను ఆ వినతి పత్రానికి జోడించి సబ్ కలెక్టర్కు అందజేసి విచారణ చేపట్టాలని విన్నవించారు.

లిప్రొఫార్మా వన్ రిజిస్టర్ జిల్లా కార్యాలయంతో పోల్చి చూస్తే రాజంపేట రెవిన్యూ డివిజన్లో ని అన్ని మండలాల్లో భూముల అవకతవకులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

లిరాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముఖ్యంగా రాజంపేట పుల్లంపేట పెనగలూరు నందలూరు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల్లో అధికంగా ప్రభుత్వ భూములను అటవీ శాఖ భూములను విచ్చలవిడిగా ఆక్రమించుకొని కొద్దిమంది అమ్ముకొని వ్యాపారం చేస్తున్నారు వారందరి పైన సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ లిరాజంపేట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నది అలాగే చెత్త సేకరణ చాలా ఘోరంగా ఉన్నది దీనిపైన సంబంధిత కమిషనర్కి ఆదేశాలిచ్చి రాజంపేట మున్సిపాలిటీ పరిశు భ్రంగా ఉండేటట్టు చూడాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. లిరాజంపేట డివిజన్లో ఇసుక క్వారీలు లేని కారణంగా గత రెండు నెలల నుండి కార్మికులకు పని లేక రోజు కూలీలు చాలా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక క్వారీలకు అనుమతి ఇవ్వాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి డిమాండ్ చేస్తుంది. లిరాజంపేట టౌన్ లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నది అందరూ షాపులు వాళ్ళు ముందుకు వచ్చి రోడ్డున ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేసే వాళ్ళు కూడా రోడ్ల మీదే బండలు పెట్టి వాహనదారులకు పాదాచారులకు చాలా ఇబ్బందిగా ఉంది మీ ద్వారా పోలీస్ శాఖకు విన్నవించుకోవడమేమనగా ట్రాఫిక్ వీలైనంతవరకు క్రమబద్ధీకరించాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. లిరాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ సమస్యలతో పెండింగ్ ఉన్నది కావున మీరు దీనిపై దృష్టి ఉంచితే ఆ సమస్య త్వరగా పూర్తవుతుంది అటు వైపు ఉన్న కళాశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు అటువైపు ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. కావున మీరు దీనిని త్వరగా పూర్తి చేయగలరని ఆశిస్తున్నాం. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ బిజెపి బృందం చెప్పిన సమస్యలను సానుకూలంగా విని చక్కగా స్పందించారు త్వరలోనే అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శులు జీకే నాగరాజు, వివి రమణ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా కేరళకు తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత..!

### -తెలుగుగంగ డ్యామ్ వద్ద గోశాలకు తరలింపు

దువ్వూరు, సూర్య వాస్తవం :

గోవులు, ఎద్దులను అక్రమంగా కేరళకు తరలిస్తున్న లారీని పట్టుకొని తెలుగు గంగ వద్ద ఉన్న చల్లబసాయపల్లె గోశాలకు తరలించారు. బుధవారం తెల్లవారుజామున పోరుమామిళ్ల మండలం వంకమరి సమీపంలో 35 ఆవులు, ఎద్దులను కొనుగోలు చేసి అక్రమంగా లారీలో కేరళలో అమ్మేందుకు తీసుకువెళ్ళుతున్న లారీని బిజెపి నాయకులు, గోవుల సంరక్షకులు అడ్డగించి అక్కడి నుంచి దువ్వూరు మండలం చల్లబాసాయిపల్లె సమీపంలో తెలుగుగంగ డ్యాం వద్ద ఉన్న గోశాలలో తరలించారు.





# కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం?

## సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి లో చేరిన వైసిపి ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## పార్టీలో చేరిన వారిని అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ

కుప్పం (చిత్తూరు జిల్లా) జూలై 31 సూర్య వాస్తవం
కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం, గుడిపల్లి కుప్పంకు చెందిన పలువురు ఎంపీటీసీలు సర్పంచ్లు, కుప్పం మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల కూటమి అభ్యర్థులతో ఎన్నికలలో విజయం సాధించి అధికారం చేపట్టడంతో కుప్పం నియోజకవర్గంలో రాజకీయ కదలిక మొదలైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎం గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కుప్పం పర్యటనకు విచ్చేయడం ఆయన సతీమణి నారా భువనేశ్వరి సైతం నాలుగు రోజులపాటు కుప్పంలోని 4 మండలాలలో విస్తృతంగా పర్యటించడం కుప్పంలో మారుతున్న రాజకీయాలకు వేదికగా మారింది. ఇందులో భాగంగా ట్రబుల్ షూటర్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తాను కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ఎలా కీలకంగా మారారో కుప్పం ప్రజలకు అర్థమైంది. ఇందులో భాగమే గత ఐదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి కారణమవుతోందని స్థానికులు అనుకుంటున్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను, కార్యకర్తలను ఆ పార్టీ గాలికి వదిలేసిందన్న నిజాలను ఆ పార్టీ శ్రేణులే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సామాజిక మాధ్యమాలలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెల్లడి చేస్తున్నారు. కాగా బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో కుప్పం మున్సిపాలిటీకి చెందిన వైసిపి కౌన్సిలర్లు అమరావతిలోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వారిలో జగన్, రవి, సోముశేఖర్, ఎంఆర్ సురేష్, సయ్యద్ అలీ,లు కుప్పం మున్సిపాలిటీ కౌన్సిలర్ లుగా కొనసాగుతున్నారు. అలాగే గుడుపల్లి మండలానికి చెందిన ఎంపీటీసీలు నారాయణస్వామి, వెంకటేశ్వరమ్మ, శ్రీకాంత్, వెంకటేష్, రాజేశ్వరి, సంపంగి,లు కుప్పం మండలానికి చెందిన ఎంపీటీసీలు తిమ్మరాయన్, శ్రీనాథ్, నారాయణ,లు శాంతిపురం మండలానికి చెందిన సర్పంచులు ఉమాదేవి శేఖర్, వనితా సుబ్రహ్మణ్యం, రవి కుమార్, చంద్రప్ప, బిఎన్.వెంకటేశ్ లు ముఖ్యమంత్రి సమక్షంలో తెదేపాలో చేరారు. వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న కాలంలో రాజకీయంగా, ఆర్థికంగా, బలపడేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో జెండా ఎగురవేశేలా కృషి చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు.ఇదిలా ఉండగా గతంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆయన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుని వెళ్లినా ముఖ్యమంత్రి అనుమతి లభించకపోవడంతో నిరాశగా వెను తిరిగారు. అయినా ఆయన పార్టీలో చేరడానికి తెలుగుదేశం పార్టీలో అడ్డంకులేవి లేవని స్పష్టమవుతోంది. కారణం ఇటీవల పలువురు తెలుగుదేశం కార్యకర్తలు వైసిపి నేతలను టిడిపిలో చేర్చుకోవద్దంటూ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం కు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా భువనేశ్వరికి ఫిర్యాదు చేయడంతో ఆమె సున్నితంగా తాను పార్టీ విషయాలలో జోక్యం చేసుకోలేని, కార్యకర్తలు పార్టీ నేతలు కష్టాలలో ఉంటే వారిని ఆదుకోవడానికి మాత్రమే ముందుకొస్తున్నానని వారి ముందు కుండబద్దలు కొట్టారు. అంతేకాకుండా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పార్టీలో చేరుతున్న విషయంపై కుప్పంలో ప్రజలందరూ చెలు కొరుక్కున్నారు. ఎవరు ఖండించిన ఆ పార్టీ ప్రముఖ నేతలు ఆయన చేరికను ఖండించకపోవడం కూడా ప్రధాన కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీని పుంజుకున్నాలా చేయడానికి లో లోపలే కసరత్తులు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు.అయితే రానున్న కాలంలో కుప్పం మున్సిపాలిటీ పాలకవర్గం మొత్తం తెదేపా కైవసం కానున్నదన్న వార్తలను కూడా రాజకీయ శ్రేణులు, ప్రజలు కొట్టి పారేయడం లేదు. అందుకు కారణాలూ లేకపోలేదు. ముఖ్యంగా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ




నేతలు కనీసం తమ పార్టీ ఓటమిపై ఆత్మ విమర్శ చేసుకోవడం కానీ నిరాశకు గురైన కార్యకర్తలను పట్టించుకోకపోవడం, కనీసం వారికి ధైర్యం చెప్పే నాయకులు కూడా భూతద్దం పెట్టి వెతికినా దొరకకపోవడం ఆ పార్టీ కార్యకర్తలను నేతలను ఆవేదనకు గురిచేస్తోంది. అంతేకాదు గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా అధ్యక్షుడిగా కుప్పం నియోజకవర్గం కొనసాగిన ఆ పార్టీ ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ కూడా ఓటమి కారణాలను విశ్లేషించే ప్రయత్నం చేయలేదని. ఆ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు ఆయన మీద గుర్రుమంటున్నారు.
దీంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన కుప్పంలో అడుగుపెట్టినప్పటి నుంచి అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలను కలుస్తూ, ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడాలన్నకాంక్షతో కుప్పం నియోజకవర్గం లో లక్ష మెజారిటీ ఏ లక్ష్యంగా చేసుకొని కార్యకర్తలతో కలిసి రేయింబవళ్ళు కష్టపడ్డారు. ఫలితంగా తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు జనసేన బిజెపి పార్టీ తో కలిసి కూటమి సహకారంతో అధికారంలోకి రావడం కుప్పం నియోజకవర్గంలో శాసనసభ్యులుగా చంద్రబాబునాయుడు గెలవడం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం, ఆగమేఘాల మీద అన్నీజరిగిపోయాయి. కాగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బిఆర్ సురేష్ బాబు,గుడుపల్లి, శాంతిపురం, కుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు టీఎం బాబు నాయుడు, భాష్యం విశ్వనాథ నాయుడు, ప్రేమ్ కుమార్, కుప్పం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్, గుడుపల్లి మండల మాజీ జెడ్పీటీసీ బేటప్ప నాయుడు, మల్లానూరు మాజీ ఎంపీటీసీ రామచంద్ర, కుప్పం ఎంపీపీ అభ్యర్థి స్వాతి రాజగోపాల్, కృష్ణ దాసన పల్లి మహేంద్ర, నేతలు పాల్గొన్నారు.

## నూతన సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కి సన్మానం:విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి

వీరబల్లి: సూర్య వాస్తవం జూలై 31
అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ రాజేంద్రన్ ని విఆర్డీఎస్ సంస్థ అధ్యక్షుడు ఏపీ సి ఆర్ పి ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సురేంద్రారెడ్డి జోనల్ కమిటీ అధ్యక్షుడు మర్యాద



పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పూల మొక్క అందచేశారు.వీరు చేస్తున్న సామాజిక కార్యక్రమాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి పల్లి లో విద్యుదా ఘాతంతో రైతు మృతి

నార్పల సూర్య వాస్తవం:
మండల పరిధిలోని గుంజేపల్లి పంచాయతీలోని నలపరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం విద్యుదా ఘాతంతో రమణారెడ్డి (55) అనే రైతు విద్యుత్ తీగలపైనే పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తన పొలంలోని విద్యుత్ స్తంభానికి నిచ్చెన వేసుకొని ఫీజు వేయడానికి స్థంభమెక్కిన రమణారెడ్డి ఒక్కసారిగా విద్యుత్ తీగలకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదా ఘాతానికి గురైన రమణారెడ్డి అక్కడికక్కడే విద్యుత్ తీగలపైనే పడి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు



కుమారులు ఉన్నారు. నల్లపురెడ్డిపల్లి తాడిమర్రి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.రైతు సంబంధిత సబ్ స్టేషన్ లో ఎల్ సి తీసుకున్నాడా లేదా ఎల్ సి తీసుకున్న ఎవరైనా ఆన్ చేశారా అన్న అనుమానాలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. సంఘటన స్థలంలో భారీ స్థాయిలో గ్రామస్తులు చేరుకున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం రమణారెడ్డి తన పెద్ద కుమారుడు నాగేశ్వర రెడ్డికి వివాహం చేశాడు. సంఘటన స్థలానికి నార్పల పోలీసులు చేరుకొని మృతదేహాన్ని కిందికి దింపి శవపరీక్ష నిమిత్తం అనంతపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ నాగరాజు తెలిపారు.

## డాక్టర్ ఎల్లప్పకి ఘన సన్మానం

పామిడి (సూర్య వాస్తవం): పామిడి పట్టణానింలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ సి ఎల్లప్ప సేవానిరతికిగాను బుధవారం సిహెచ్‌సి వైద్య సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు పాటు పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పేద ప్రజలకు వైద్యం అందిస్తూ సిబ్బందితో ఎంతో



మంచిగా ఉంటూ డిసిఎస్ ప్రమోషన్ మీద గుత్తి కమ్యూనిటీ ఆసుపత్రికి బదిలీ కావడం జరిగింది. డాక్టర్ ఎల్లప్ప సేవలు చేసినందుకు ఇక్కడ వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది సానిటేషన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ సి ఎల్లప్ప చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు శివ కార్తిక్ రెడ్డి కిరణ్మయి మహేష్ కమలాకర్ రాఘవేందర్ రెడ్డి ఆయుర్వేద వైద్యురాల కృష్ణవేణి ఫిజియోథెరపిస్ట్ పద్మలత హెడ్ నర్సు శివకుమారి, నర్సులు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ డిప్యూటీ మేయర్ కుమారుడి జన్మదిన వేడుకలు

కడప సూర్య వాస్తవం : కడపలో టిడిపి యువ నాయకుడు, మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా కుమారుడు బుచ్చర్ అబ్దుల్లా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని బుచ్చర్ స్ట్రీట్ లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో మాజీ డిప్యూటీ మేయర్,టిడిపి నేత అరిఫుల్లా పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణి చేశారు. అనంతరం పట్టణ వసతి నిరాశ్రయుల గృహంలో వృద్ధులకు ఫ్రూట్స్, బ్రేడ్‌లను పంపిణి





చేశారు. ఈ సందర్భంగా అరిఫుల్లా మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన చదువు కోసం ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు. పుట్టినరోజు వేడుకలు జరుపుకునే వారందరు నిరుపేదలకు ఆదుకోవాలన్నారు. అబ్దుల్లా పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏటా టిడిపి యువ నాయకుడు అబ్దుల్లా మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టార్ దావుద్, 29వ డివిజన్ టిడిపి మాజీ ఇంచార్జీ షామీర్, యన్టీఆర్ అల్లాబకష్, కామల్ బాషా, హాస్ను, నిజాం, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయాన్ని ఆంధ్ర ప్రాంతానికి మార్చండి

### కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన గుడిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు రామచంద్ర

గుడిపల్లి జూలై 31 సూర్యవాస్తవం (చిత్తూరు జిల్లా)
కుప్పం నియోజకవర్గ పరిధిలోని సరిహద్దు ప్రాంతమైనగుడిపల్లి మండలం ఓయ్ ఎన్ కొత్తూరు పంచాయతీకి ఇంతవరకు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఎటువంటి తపాలా సౌకర్యం గాని, కార్యాలయం గాని, లేక పోవడంతో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన తమిళనాడు ప్రాంతంలోని వేపనపల్లి తపాలా కార్యాలయానికి తమకు వచ్చిన ఉత్తరాల కోసం వెళ్లాల్సి వస్తోంది.
సదరు ఓయ్ న్ కొత్తూరు పంచాయతీకి చెందిన నిరుద్యోగులకు, ప్రజలకు,ఏవైనా ఉద్యోగ అవకాశాల ఉత్తర్వులు, స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలు, వస్తే వారు అనేక కష్టాలు పడి తమిళనాడు సరిహద్దులో గల వేపనపల్లి తపాలా కార్యాలయానికి కి వెళ్లి తీసుకోవాల్సి వస్తోంది. దీంతో ఆ ఉత్తరం వచ్చే లోపలే వారి ఉద్యోగ నియామకానికి సంబంధించిన కాలవ్యవధి కాస్తా ముగిసిపోతోంది. దీంతో నిరుద్యోగులు నిరాశకు గురవుతున్నారు. తాము ఏ విషయము తెలుసుకోలేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామని బాధపడి పోతున్నారు.
ఈ విషయం తెలుసుకున్న గుడిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు టి.రామచంద్రుడు బుధవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో కలెక్టర్ ను కలిసి తన వినతి పత్రం అందచేసి విషయాన్ని కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు.



దీంతో కలెక్టర్ తక్షణమే సదరు శాఖాధికారులకు సిఫారసు చేస్తూ ఈ అంశాన్ని పరిశీలించాలని ఉత్తర్వులు జారీచేశారు.

## కుప్పం ప్రజా పరిష్కార వేదికలో ప్రజల నుంచి 83 వినతులు

కుప్పం (చిత్తూరు జిల్లా), సూర్య వాస్తవం : చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి 83 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 53, ఆర్డీవోకు 9,






స్కిల్ డెవలప్మెంట్ అధికారికి 1, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు 2, అనిమల్ హస్బండ్రీ ఏడికి 4, డీఎస్పీకి ఒకటి, బీసీ కార్పొరేషన్ ఈడీకి మూడు హౌసింగ్ పిడికి ఆరు ఎంపీడీవో కార్యాలయానికి ఒకటి తపాలా కార్యాలయం చిత్తూరు ఒకటి ద్రావిడ యూనివర్సిటీకి రెండు వినతి పత్రాలు అందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన వారిలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, డ్వామా పిడి ఎన్, రాజశేఖర్ డిఆర్డిఎ పిడి తులసి, ఐ&పిఆర్ పిఆర్ఓ పద్మజ, కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, నేతలు సత్యేంద్ర శేఖర్, మంజునాథ్, గిరిధర్, రామకుప్పం గుడిపల్లి, శాంతిపురం, మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు, అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

### శివ ప్రకాష్ రెడ్డి అన్నమయ్య జిల్లా డీఈవో

అన్నమయ్య సూర్య వాస్తవం
ఆంధ్రప్రదేశ్ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని నేటి నుంచి 2024-25 విద్యా



సంవత్సరానికి డైరెక్టర్ నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు ఆగస్టు 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాశ్ రెడ్డి తెలియజే సిరి . 200 రూపాయల అపరాధ రుసుముతో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు .ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి గారి కార్యాలయంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల విధివిధానాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించడం అయినది పదవ తరగతిలో చేరుటకు 14 సంవత్సరాలు నిండిన వారికి మరియు ఇంటర్మీడియట్ లో చేరుటకు పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేయుటకు అర్హులు ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. వివరాలకు www.apopenschool.ap.gov.in వెబ్సైట్ నందు అవకాశం కల్పించడమైనది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ బాబు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు సూపర్డెంట్ లు రవికుమార్ లు జి సి డి ఓ రాధా, సి ఎంఓ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఇంటింటికి సామాజిక పింఛన్లు పంపిణీ

చెన్నూరు, సూర్య వాస్తవం: మండల వ్యాప్తంగా నేడు ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం తెల్లవారుజామున 4.30 గంటల నుండి సచివాలయ ఉద్యోగస్తులు, పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి, పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు, పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వివిధ పెన్షన్ దారులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటివద్దనే పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలియజేశారు, పెన్షన్ దారులు ప్రతి ఒక్కరూ పెన్షన్ తీసుకోవలసినదిగా ఆయన ఈ సందర్భంగా పెన్షన్ దారులను కోరాడం జరిగింది.



## విద్యార్థులకు బ్యాగులు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కదిరి జులై 31 సూర్య వాస్తవం
విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించడమే సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ లక్ష్యమని కదిరి శాసనసభ్యులు కందికుంట



వెంకటప్రసాద్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కదిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాయ్స్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పాఠ్యపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అక్షరాస్యులుగా మారాలని నిరక్షరాస్యత శాతం పూర్తిగా తగ్గాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం కృషి మేరకు రాష్ట్రన్ని విద్యారంగంలో మొదటి స్థానంలో ఉంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని పేర్కొన్నారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని వారు ఉన్నత విద్యావంతులుగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించే విధంగా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇంటర్మీడియట్ స్టేజ్ అనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు మంచి నడవడికలతో ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రులకు కళాశాలలకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి,పట్టణ



అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్,కళాశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మేధా విద్యాసంస్థల చైర్మన్‌కి ఘన సన్మానం

మైదుకూరు సూర్య వాస్తవం: కడప జిల్లా వ్యాప్తంగా వారంరోజులుపాటు నిర్వహించిన రక్తదాన వారోత్సవాలు సందర్భంగా మైదుకూరు మేధా డిగ్రీ కాలేజీ నందు రక్తదాన శిబిరం నిర్వహించడానికి అనుమతి ఇచ్చి, కాలేజీ యువతీ యువకులకు రక్తదానం అవగాహన కలిగించి ఎక్కువ మంది యువతీ యువకులు చేత రక్తదానం చేయించి, కార్యక్రమాన్ని విజయవంతం అవ్వడానికి కృషిచేసినమేధా విద్యా సంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులును తన చాంబర్లో కలిసి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శాలువాతో సన్మానించి స్వామి వివేకానంద చిత్రపటాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ సేవాసమితి అధ్యక్షులు వాగ్దాడం శివ శంకర్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, దేవిశెట్టి సుబ్రమణ్యం, కిన్నెర ప్రసన్న కుమార్, రామాంజనేయులు రెడ్డి పాల్గొన్నారు.






## గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.



## రామాయణంలోకి అడుగు పెడుతున్న కునాల్

బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి వార్తలు సోషల్ మీడియాలో ఎన్నోసార్లు వైరల్ కాగా.. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో నటుడు భాగం కానున్నారనే వార్త తెగ షేర్ అవుతోంది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'రామాయణ'లో కీలకపాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ఆయనకు స్క్రీన్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన పాత్ర కోసం రిహార్సిల్స్ చేస్తున్నారని టాక్. అయితే, ఈ పాత్రకు సంబంధించిన వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచాలని భావిస్తోందట. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న 'విశ్వంభర'లోనూ కునాల్ నటిస్తున్న విషయం తెలిసిందే.

ఇందులో ఆయన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'రామాయణ' విషయానికొస్తే.. చిత్రాన్ని రెండు భాగాలుగా తీయాలని మేకర్స్ భావిస్తున్నారు. 2025 డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనుకుంటున్నారు. దీని కోసం పన్నెండు భారీ సెట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయోధ్య, మిథిలా నగరాలను తలపించేలా వాటిని తీర్చి దిద్దుతోందట మూవీ యూనిట్. 3డీ ఫార్మాట్‌లో, భారీ వ్యయంతో ముంబయిలో వీటిని రూపొందిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే దీని షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా సోషల్ మీడియాలో ఇటీవల సందడి చేశాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక సమాచారం కోసం సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## విడుదలకు సిద్ధంగా రెండు భారీ సినిమాలు

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ- డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి-రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.




## బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

### సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.








## ఆర్చర్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన దీపికా కుమారి

మహిళల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో దీపికా కుమారి ప్రీక్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. ప్యారిస్ ఒలింపిక్స్ మ్యాచ్‌లో దీపిక 6-2తో నెదర్లాండ్స్‌కు చెందిన క్వింటీ రోఫెన్‌ను ఓడించింది. క్వింటిపై దీపిక 2-0తో ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. దీపిక తొలి సెట్‌లో 29 పాయింట్లు సాధించగా.. నెదర్లాండ్స్‌కు చెందిన ఆమె ప్రత్యర్థి 28 పాయింట్లు చేసింది. తొలి సెట్‌లో ఆధిక్యంలోకి వెళ్లిన దీపిక 27-29 స్కోరుతో క్వింటి చేతిలో రెండో సెట్‌ను కోల్పోయింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య మ్యాచ్ 2-2తో సాగింది. అయితే, దీపిక మూడో సెట్‌లో పుంజుకుని 4-2తో ఆధిక్యంలో నిలిచింది. అప్పటికి.. దీపిక 25 పాయింట్లు సాధించగా, క్వింటీ 17 పాయింట్లు చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ క్రీడాకారిణి మొదటి షాట్‌ను బయట ఆడడంతో ఆమెకు పాయింట్ రాలేదు. దీంతో తర్వాతి సెట్‌లో దీపిక ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా సులువైన విజయాన్ని నమోదు చేసింది. దీపిక రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆగస్టు 3న జరగనుంది. అందులో దీపిక ప్రత్యర్థి జర్మనీకి చెందిన మిచెల్ క్రోపెన్ తో తలపడనుంది.




## మా కుర్రాళ్ల ఆటే ఆకర్షించింది: సూర్య

తాను వేసిన చివరి ఓవర్ మ్యాజిక్ కంటే.. కుర్రాళ్లు ఆడిన ఆటతీరే బాగా ఆకర్షించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 200లకు పైగా స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలన్నాడు. తాను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదని, నాయకుడిగా ఉండాలనేదే తన కోరిక అని చెప్పాడు. మంగళవారం రాత్రి శ్రీలంకతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ విజయంలో సూర్య కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ%ా% 'చివరి ఓవర్ మ్యాజిక్ కంటే మా కుర్రాళ్లు బ్యాటింగ్ చేసిన ఆటతీరే నన్ను ఆకర్షించింది.

బ్యాటింగ్‌లో 30/4, 48/5 స్కోరు సమయంలో మా కుర్రాళ్లు బాగా ఆడడంతో ప్రత్యర్థిపై పోరాడే అవకాశం మామ్ముందుంది. ఈ పిచ్‌పై 140 పరుగులను కాపాడుకోవడం పెద్ద కష్టమేం కాదు. మేము ఫీల్డింగ్ చేసే సమయంలో మా ప్లేయర్స్‌కు ఒకటే చెప్పా. గంటన్నరలో చివరి నిమిషం వరకూ మనస్సును నిమగ్నం చేస్తే విజయం సాధించవచ్చని చెప్పాను. 200ం స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలి. అప్పుడే జీవితం సమతూకంగా అనిపిస్తుంది' అని అన్నాడు. మా యువ ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. దీంతో నా పని తేలికైంది. గ్రౌండ్‌లో, డ్రెస్సింగ్ రూమ్‌లో పాజిటివ్ దృక్పథం ఉంది. గత మ్యాచ్‌కు ముందే కొందరికి విశ్రాంతి ఇస్తామని చెప్పాం. అందరికీ అవకాశం రావాలంటే అలా చేయాల్సిందే. సహచరుల కోసం ప్రతి ఒక్కరూ తమ స్థానాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఎప్పుడూ బ్యాటింగ్‌కు వెళ్లినా కాస్త ఒత్తిడిగా భావిస్తా. ఒక్కసారి కుదురుకుంటే.. ఆటను ఆస్వాదిస్తా. నేను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదు, నాయకుడిగా ఉండాలనేదే నా కోరిక. సహచర ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఫలితం రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటా' అని సూర్యకుమార్ చెప్పుకొచ్చాడు.

## ప్రిక్వార్టర్స్‌కు చేరిన పీవీ సింధు

పారిస్ ఒలింపిక్స్-2024లో భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో బుధవారం జరిగిన ఉమెన్స్ సింగిల్ మ్యాచ్‌లో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాపై 21-5, 21-10 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ప్రిక్వార్టర్స్‌కు చేరింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకువడింది.



మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది. గత కొన్నాళ్లుగా తమ సామర్థ్యానికి తగ్గట్లుగా ప్రదర్శన చేయనప్పటికీ సింధు విశ్వక్రీడల్లో తిరిగి సూపర్ ఫామ్‌లోకి రావడం భారత్‌కు శుభసూచకం.

## పీవీ సింధు ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా..

### మను బాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు!

భారత మహిళా షూటర్ మను బాకర్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఈ హరియాణా అమ్మాయి రికార్డుల్లో నిలిచింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మను.. అదే వేదికపై సహచరుడు సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. రెండు పతకాలు సాధించిన మను తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కోసం తాను ఓ ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశానని తెలిపింది. 'భారత క్రీడా చరిత్రలో గొప్ప వారి గురించి నేను ఎప్పుడూ తెలుసుకుంటూనే ఉంటా. ప్రస్తుత తరంలో పీవీ సింధు, నీరజ్ చోప్రా బాగా తెలుసు. ఇద్దరు గొప్ప అథ్లెట్స్. వారి శ్రమను అభినందించలేకుండా ఉండలేం. ఓ సమయంలో నేను పీవీ సింధు కోసం ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశా. కొందరు



అనుచిత వ్యాఖ్యలు చేస్తుండటంతో వారి నుంచి ఆమెను డిఫెండ్ చేయడానికి ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా. నెటిజన్లకు కౌంటర్ ఇస్తూ అడ్డుకొనేందుకు ప్రయత్నించా' అని మను బాకర్ తెలిపింది.ఈ అంశంపై తాజాగా తెలుగు తేజం పీవీ సింధు స్పందించింది. 'మీ మంచి మనసుకు ధన్యవాదాలు. రెండు ఒలింపిక్ పతకాల క్లబ్‌లోకి మను బాకర్‌కు స్వాగతం. మేం కూడా నీ మార్గంలోనే ఉన్నాం' అని సింధు పేర్కొన్నారు. పీవీ సింధు నేడు బరిలోకి దిగనుంది. మహిళల సింగిల్స్ పోటీలో క్రిస్టిన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం జరగనుంది. ఇందులో విజయం సాధిస్తే క్వార్టర్స్‌కు చేరుకుంటుంది.

## ప్రీ క్వార్టర్‌కు చేరిన లక్ష్యసేన్..!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత షట్లర్లు దుమ్మురేపుతున్నారు. ఇప్పటికే మహిళల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రీ క్వార్టర్స్ చేరగా.. తాజాగా పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. బుధవారం జరిగిన తన చివరి లీగ్ మ్యాచ్‌లా లక్ష్యసేన్ 21-18, 21-12 తేడాతో ప్రపంచ నాలుగో ర్యాంకర్, ఇండోనేషియా షట్లర్ జొనాథన్ క్రిస్టీపై విజయం సాధించింది. తొలి గేమ్‌లో ఇండోనేషియా బాక్సర్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొన్న లక్ష్యసేన్.. ఓ దశలో 2-8తో వెనుకబడి ఓటమి దిశగా సాగాడు. కానీ ఆ తర్వాత అద్భుత పుంజుకొని ఆధిక్యం సాధించడంతో పాటు గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లోనూ ఇదే జోరును కనబర్చి సునాయసంగా విజయం సాధించాడు. దాంతో గ్రూప్-ఎల్ నుంచి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. మొత్తం 16 గ్రూప్స్ నుంచి ఒక్కో ప్లేయర్ క్వార్టర్ ఫైనల్‌కు చేరనున్నారు. అంతకుముందు తెలుగు



తేజం పీవీ సింధు రెండో విజయాన్ని నమోదు చేసింది. తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో సింధు 21-5, 21-10 తేడాతో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాను ఓడించింది. ఈ గెలుపుతో ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకుపడింది. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

# నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

**- 2,67,772 మంది లబ్దిదారులకు రూ.113.17 కోట్లు పంపిణీకి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి సూర్య వాస్తవం: జూలై నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఆగస్ట్ 1న ఉదయం 6 గం. నుండి పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సాంకేతిక కారణాలవలన, ఇతర కారణాల వలన మిగిలిపోయిన వారికి 2వ తేదీన మాత్రమే పంపిణీ చేయనున్నట్లు తెలుపుతూ లబ్ధిదారులు1వ తేదీన వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 2,67,772 మంది లబ్ధిదారులకు సుమారు రూ.113.17 కోట్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ.3,000/- ల నుండి రూ.4,000/- వరకు పెంచడమైనదని, అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000/- ల నుండి రూ.6,000/- వరకు పెంచడమైనదని, డిఎం హెచ్ఓ పెన్షన్ లు రూ.5,000/- ల నుండి రూ.10,000/- వరకు పెంచడమైనదని, ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000/- ల నుండి రూ.15,000/- వరకు పెంచడమైనదని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తారని అదే రోజు 99 శాతం తగ్గకుండా పూర్తి చేయాలని, సాంకేతిక కారణాలవలన, ఇతర కారణాల వలన ఇంకనూ మిగిలిపోయిన వారికి 2వ తేదీన మాత్రమే పంపిణీ చేస్తారని, పెన్షన్ లబ్ధిదారులు అందరూ 1వ తేదీనే ఎవరి ఇంటి వద్దనే వారు ఉండి పెన్షన్ తీసుకోవాలి అని, బయట గ్రామాలకు వెళ్ళిన వారు కూడా 1 వ తేదీన తమ పెన్షన్ ఉన్న గ్రామాలలో తమ ఇంటి వద్ద వుండి పెన్షన్ తీసుకోవాలని తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సదరు పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పెన్షన్ లబ్దిదారులు ఎవరూ వ్యయ ప్రయాసలకోర్చి సచివాలయ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని తెలిపారు.

# గూగూడు కుళ్లాయ స్వామికి హుండీ వల్ల 37.27 లక్షల ఆదాయం



నార్పల సూర్య వాస్తవం: మహిమాన్వితుడు గూగూడు కుళ్లాయ స్వామికి బ్రహ్మోత్సవాల సందర్భంగా 37.27 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిని సాకేతపురం శోభ తెలిపారు. జూలై నెల 7 నుంచి 19వ తేదీ వరకు గూగూడు కుళ్లాయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం గూగూడు లోని దేవస్థానం నందు గూగూడు కుళ్లాయి స్వామికి భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ లెక్కింపు వల్ల నగదు 37లక్షల27 వేల 719 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సాకేతపురం శోభ ఆలయ ప్రధాన అర్చకులు హుసేనప్ప, ఆంజనేయస్వామి అర్చకులు వెంకటాచలపతి రాయల్, గ్రామ సర్పంచ్ రమణ కుమారి శివయ్య, ఎంపీటీసీ రాజారెడ్డి, గ్రామ పెద్దలు ఓబులేసు, పిఓ రాజన్న, డీలర్ రాజన్న,జాఫర్ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలోని ఆప్కాస్ విలీనంలో అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు సూర్య వాస్తవం విలేఖరి ఫిర్యాదు

**-విచారణ కు ఆదేశిస్తామని కలెక్టర్ హామీ.**

**-164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లో కనీస విద్యార్హత , ఆర్డర్ కాపీలు, రోస్టర్ పాయింట్లు లేని వైనం.**

**-విచారణ జరపకుండా కాంట్రాక్టు లోకి విలీనం చేయడానికి నివేదికలు సిద్ధం చేస్తున్నారు.**

**-గత ప్రభుత్వ హయం లో లక్షల్లో ముడుపులు చెల్లించినట్లు సమాచారం.**

**- కళాశాల సిబ్బంది కాసులు కోసం కక్కుర్తి పడినట్లు అభిప్రాయాలు వ్యక్తం.**

**-గతంలో కళాశాల యంత్రాంగం తప్పులను సరిదిద్దుతారో లేదో వేచి చూడాలి.**



కలెక్టర్ వినోద్ కుమార్.వి కి వివరాలు వెల్లడిస్తున్న సూర్యావాస్తవం మెడికల్ రిపోర్టర్

అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం): అనంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లోకి విలీనం చేసిన ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాల జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ వైద్య కళాశాల లో స్టోర్ కీపర్లు , ల్యాబ్ అసిస్టెన్స్ సిబ్బంది , రికార్డు అటెండర్ , స్వీపర్స్ , వంటి మొదలగు 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు వీరిని గత ప్రభుత్వ హయం లో ఆప్కాస్ లోకి విలీనం చేసే ప్రక్రియలో ప్రభుత్వ నియమాలు మరియు ఆప్కాస్ నియమాలు ఉల్లంఘించి రోస్టర్ పాయింట్లు మరియు ఆర్డర్ కాపీ లు , సంబంధిత విద్యార్హత లు , లోకల్ స్టడీ సర్టిఫికెట్లు పత్రాలు , లేకుండా అనధికార వ్యక్తులు అడ్డగోలుగా కాసులకు కక్కుర్తిపడి ఆప్కాస్ లోకి విలీనం చేయడం జరిగింది. గతం లో వున్న కళాశాల సిబ్బంది అవకతవకలు పాల్పడినట్లు తెలుస్తోంది.అనుమానాలు రావడం తో ఇటీవ కాలంలో కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్య రావు దీనిపై వెరిఫికేషన్ చేయాలని జూన్ నెల 20 వ తారీఖున ఒక సర్క్యులర్ విడుదల చేయడం తో విషయం వెలుగులోకి వచ్చింది .వెరిఫికేషన్ పై సరైన నివేదికలు నేటి వరకు వెలువడలేదు. కళాశాల సిబ్బంది తీరు చూస్తుంటే లక్షల్లో ముడుపులు ముట్టచెప్పినట్లు అనుమానాలు వ్యక్తం.ఉద్యోగుల అక్రమ ఆప్కాస్ విలీనం పై తప్పులను సరిచేయకుండా అక్రమాల పై సరైన విచారణ జరపకుండా 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ను కాంట్రాక్ట్ పద్దతిలోకి విలీనం చేయాలని తప్పుడు ఫైల్ లు సిద్ధం చేయడం లో నిమగ్నం అయినట్లు తెలుస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ గారు పూర్తి విచారణ జరిపి చర్యలు చేపడతామని హామి ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య కళాశాల యంత్రాంగం తమ తప్పులను సరిదిద్దుకుంటుందో లేదో వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**-రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



తిరుపతి సూర్య వాస్తవం: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. నాయుడుపేట దగ్గర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చనిపోయారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల వారీగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత సమాచారాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఐ రాడ్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. గుడ్ సమా రిటన్ ప్రమాదం జరిగినప్పుడు దగ్గరగా ఉన్న వ్యక్తులు ప్రమాదం జరిగిన గంటలోపు ( గోల్డెన్ టైం) సమాచారం అందించిన, ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టి వ్యక్తి ప్రాణాలు కాపాడిన వ్యక్తికి ప్రశంసా పత్రంతో పాటు రూ. 5000 నగదు బహుమానంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రమాదకర మలుపుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా రవాణా అధికారి ఆదినారాయణ, పి డి నేషనల్ హైవే తిరుపతి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి నూతన అధ్యక్షులుగా తాయి నితిన్




కదిరి, సూర్య వాస్తవం: కదిరి పట్టణం లోని స్థానిక వైయస్సార్ నగర్లో గల బైరెడ్డి ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ కదిరి నూతన కార్యవర్గాన్ని ఇన్స్టాలేషన్ ఆఫీసర్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి పట్టణ సిఐ జి .వెంకటేశ్వర్లు, స్థానిక ప్రభుత్వ వైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, రోటరీ క్లబ్ సభ్యులు మేడా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 2024-2025 సంవత్సరం నూతన అధ్యక్షునిగా తాయి నితిన్, సెక్రటరీగా నామ నాగార్జున్, ట్రెజర్ గా నేతి అభినయ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ గత ఏడు సంవత్సరాలుగా విద్య, వైద్య సామాజిక రంగాలలో కదిరి పట్టణం గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో పచ్చి పులుసు రాఘవేంద్ర, శ్రీనివాస్, ప్రశాంత్, డాక్టర్ మదన్ కుమార్,శివ శంకర్, వాల్మీకి అనిల్ కుమార్ రెడ్డి,డాక్టర్ బాబా ఫక్రుద్దీన్,కిషోర్ కుమార్ రెడ్డి, హర్షవర్ధన్,రంజిత్, పృథ్వీరాజ్, నామ రాఘవేంద్ర,మట్టా రాజీవ్, మహేశ్వర్ రెడ్డి, తాయి శ్రీనివాస్, తాహెర్ వలి, శ్రీనివాస్ కిరణ్, ప్రభాకర్,విజయానంద్ ప్రసాద్, బ్రహ్మచారి , డాక్టర్ ఇస్మాయిల్ ఆజాద్,సోమశేఖర్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఎస్పీ సత్కారం




తిరుపతి సూర్య వాస్తవం: వృత్తిలో అంకిత భావంతో నిరంతరం విధులు నిర్వహించిన పోలీసు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పి ఎల్ సుబ్బారాయుడు అన్నారు. పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సన్మాన సభ బుధవారం పోలీస్ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు పోలీసు శాఖ అని, ఇన్నాళ్ళు మీరు అందించిన సేవలు అమోగంఅని, అందరు తమకు ఇచ్చిన విధులను అంకితభావంతో నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పరిపాలన అదనపు ఎస్పి వెంకట్రావు, వెల్ఫేర్ ఆర్ఐ రమణారెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ శంకర్ రెడ్డి, సభ్యులు హాజరయ్యారు.

# తల్లిపాలతోనే శిశువులకు సరైన పోషకాహారం : కలెక్టర్



తిరుపతి సూర్య వాస్తవం: తల్లిపాలతోనే శిశువులకు సరైన పోషకాహారం లభిస్తుందని, తద్వారా శిశువులకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు శిశువులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సచివాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ నగరపాలక సంస్థ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను 1992లో తల్లిపాలను ప్రోత్సహించడానికి తల్లి పాల ఆవశ్యకత ను గురించి అవగాహన కల్పిస్తూ అప్పటి నుండి ప్రతి ఏట వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ ను ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటున్నామని తెలిపారు. తల్లి పాలివ్వడం వల్ల తల్లులకు, శిశువులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలనిన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లి పాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీహరి, శ్రీనివాసరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ మురళీని కలిసిన సింగనమల ఎమ్మెల్యే శ్రావణి



అనంతపురం (సూర్య వాస్తవం): అనంతపురం జిల్లా ఎస్పీ మురళీకృష్ణను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అరుదైన జ్ఞాపకం.. పదవీ విరమణ మహోత్సవం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**- పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమెంటో అందజేసిన జిల్లా కలెక్టర్**

అనంతపురం టౌన్ సూర్య వాస్తవం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం రాత్రి పదవీ విరమణ ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన జ్ఞాపకంలాంటి కార్యక్రమం అన్నారు. ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగి చేసిన సుదీర్ఘకాలం సేవకు గుర్తుగా వేడుకగా పదవీ విరమణ కార్యక్రమం జరుపుకుంటారన్నారు. పదవీ విరమణ ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించాలనే ఆలోచన తాను తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం సబ్ కలెక్టర్ గా ఉన్నప్పుడు ఎనిమిది సంవత్సరాల కిందట వచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ఒక కుటుంబమని, దానికి పెద్ద కలెక్టర్ అని, పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొంటే చాలా బాగుంటుందని తాను గుర్తుంచుకొని దానిని ఇప్పటికీ అమలు చేస్తున్నామన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మంచి పాజిటివ్ వైబ్రేషన్ తో ఇంటికి వెళ్లాలన్నారు. ఉద్యోగ విధుల్లో ఉన్నవారు స్పష్టతతో, చిత్తశుద్ధితో పని చేయాలని, జిల్లాని అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలన్నారు. పదవీ విరమణ కార్యక్రమాన్ని గత నెలలో మొదలుపెట్టామని, ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ మంజూరు పేపర్లు అందిస్తున్నామన్నారు. ఈ నెలలో అందరి పెన్షన్ మంజూరు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. పదవీ విరమణ చేస్తున్న ప్రతి ఒక్కరి పెన్షన్ అప్రూవల్ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని డిఆర్ఓని ఆదేశించారు. అలాగే పార్ట్ జిపిఎస్ క్లైమ్ చేయాలంటే అప్రూవల్స్ ఇవ్వాలని, దానికి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు ప్రతిపాదనలు అందించాలన్నారు. పదవీ విరమణ అనంతరం ఇంటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ సగౌరవంగా వెళ్లేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, ఎస్డీసి ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



[illegible] ఇప్పటివరకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా హింసిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. విసి, రిజిస్టర్ ఆదేశాలను ఉల్లంఘించిన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఎస్వి యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రిన్సిపల్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కోర్స్ ఫీజులు పూర్తిగా కడితేనే హాల్ టికెట్స్ ఇస్తామని చెప్పడం సిగ్గు చెటని నాయకులు వాపోయారు. ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా ఎలా కట్టాలని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫిజు రియాంబర్స్ మెంట్ చెల్లించారని, ఫెండింగ్ లో ఉన్న వాటిని ఇస్తే తప్ప చెల్లించలేని పరిస్థితి అని ఇలాంటి పరిస్థితిలో పరీక్షలు రేపు పెట్టుకొని ఎలా అంత ఫిజులు చెల్లించాలని మండిపడ్డారు. పరీక్ష ఫీజులు కట్టిన ప్రతి విద్యార్థికి హాల్ టికెట్స్ ఇవ్వాలని, లేని పక్షంలో రేపు జరగబోయే పరీక్షలు అన్నిటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ భూపతి నాయుడు విద్యార్థులందరికీ హాల్ టికెట్స్ ఇచ్చి పరీక్షలు రాపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి లు నరేంద్ర, వినోద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు అక్బర్, రవి, యూనివర్సిటీ స్కాలర్ మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మాధవ్ కృష్ణ, జిల్లా నాయకులు తేజ, వీరేష్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు

చెన్నూరు, సూర్య వాస్తవం:మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొక్కరాయపల్లె నందు సోమవారం దాత మాజీ ఎంపీటీసీ వాసుదేవరెడ్డి శిక్షా సప్తహాలో భాగంగా తిథి భోజనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పిల్లలందరికీ మాంసాహార భోజనం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ-2 సునీత మాట్లాడుతూ, పేద పిల్లలకు ఒక రోజు రుచికరమైన ఆహారం అందించాలనే ప్రభుత్వ ఆదేశాలకు దాత వాసుదేవరెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డిని అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ప్రధానోపాధ్యా యురాలు హేమలత, వీరనారాయణ, సిఆర్ఎంటి విజయమ్మ ,సూరి, లక్ష్మణ్, రవి ,గురయ్య సుగుణమ్మ , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కత్తి పద్మారావుపై చర్యలు తీసుకోండి

తిరుపతి సూర్య వాస్తవం: హిందువుల మనోభావంలో దెబ్బతీసేలా దేవతలను కించపరిచే మాట్లాడిన కత్తి పద్మారావుపై చర్యలు తీసుకోవాలని చీనేపల్లి కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం టిటిడి ఈవో జె శ్యామలరావును మర్యాదపరంగా కలిసి శ్రీవారిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చీనేపల్లి కిరణ్ కుమార్, ఇ.కిరణ్ లు వినతి అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఈవో చర్యలు తీసుకునేందుకు ఆదేశిస్తామన్నారు.



# పొలిటికల్ బ్రదర్స్..

**-పవన్ కల్యాణ్, లోకేశ్ మధ్య రోజురోజుకు పెరుగుతున్న అనుబంధం**

అమరావతి, సూర్య వాస్తవం: ఆ ఇద్దరూ సూపర్ బ్రదర్స్.. ఒకటే మాట.. ఒకటే బాట వారి మధ్య భేదాభిప్రాయాలు రాకపోతాయా? అని ఎదురుచూస్తున్నవారికి నిరాశే మిగులుతోంది. రోజురోజుకి వారి మధ్య బంధం బలపడుతోంది. అన్నకు తోడుగా తమ్ముడు తమ్ముడు నిర్ణయాలకు అండగా అన్న ఒకరికొకరు అన్నట్లు సాగుతోంది వారి ప్రయాణంఅ ఇద్దరి మధ్య అనుబంధం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. రాజకీయ చదరంగంలో ఎంతో పరిణతితో వ్యవహరిస్తున్న ఆ ఇద్దరు ఎవరూ..? వారి మధ్య అనుబంధం ఎంత ధృడంగా సాగుతోంది?

**సరికొత్త చరిత్రకు నాంది పలుకుతున్న పవన్, లోకేశ్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హెఆర్‌డీ మంత్రి నారా లోకేశ్ మధ్య పరస్పర సహకారం ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. పవన్ మాట లోకేశ్ బాట అన్నట్లు సాగుతున్న పొలిటికల్ జర్నీ ఆసక్తిరేపుతోంది. వీరిద్దరి పరస్పర సహకారం రోజురోజుకు పెరుగుతున్న అనుబంధం రాజకీయ ప్రత్యర్థులకు నిరాశే మిగుల్చుతోం దంటున్నారు. కూటమిలో విభేదాలు రావాలంటే ఈ ఇద్దరి మధ్య అగ్గిరాజేయాలని ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నా. ఇద్దరూ ఎంతో సమన్వయంతో నడుచుకోవడమే కాకుండా.. ఇరు పార్టీల కేడర్‌కు సరైన దిశానిర్దేశం చేస్తూ సరికొత్త చరిత్రకు నాంది పలుకుతున్నట్లు చెబుతున్నారు.

**పవన్‌ను ఓ అన్నలా భావిస్తూ లోకేశ్ అడుగులు..**

మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ద్వారా మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కు చాలా ప్రాధాన్యమిస్తున్న సంకేతాలు పంపారంటున్నారు. ఇటీవల జనసేన సమావేశంలో అన్న క్యాంటీన్లలో కొన్నింటికి డొక్కా సీతమ్మ పేరు పెడితే బాగుంటుందని డిప్యూటీ సీఎం పవన్ చేసిన ప్రతిపాదనకు మంత్రి నారా లోకేశ్ వెంటనే



స్పందించారు. పవన్ తన పార్టీ సమావేశంలో చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకున్న లోకేశ్%%. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ద్వారా పవన్ ఆదర్శాలను తాము ఆచరిస్తామని చెప్పకనే చెప్పారు. ఈ ఒక్క విషయంలోనే కాదు టీడీపీ-జనసేన మధ్య పొత్తు కుదిరిన క్షణం నుంచి పవన్‌తో చక్కని సమన్వయానికి ప్రాధాన్యమిస్తూ. పవన్‌ను ఓ అన్నలా భావిస్తూ అడుగులు వేస్తున్నారు లోకేశ్.

**కుమారుడి కన్నా ప్రభుత్వంలో పవన్‌కే ఎక్కువ ప్రాధాన్యం..**

కూటమి నేత, సీఎం చంద్రబాబు సైతం పవన్‌కు ఎంతో గౌరవం ఇస్తున్నట్లు చెబుతున్నారు. తన క్యాబినెట్‌లో రెండో స్థానం ఇవ్వడమే కాకుండా అన్ని విషయాల్లోనూ పవన్‌కు ప్రాధాన్యమిస్తూ తన కుమారుడు కన్నా ప్రభుత్వంలో పవన్ ప్రాధాన్యం ఎక్కువ ఉండేలా చూడటం కూడా పవన్, లోకేశ్ మధ్య అనుబంధాన్ని పెంచుతోందంటున్నారు. గత నెలలో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం తర్వాత రెండో స్థానంలో పవన్, మూడోస్థానంలో లోకేశ్ ప్రమాణం చేశారు. మంత్రిగా లోకేశ్ ప్రమాణస్వీకారం తర్వాత చంద్రబాబు, ఆ తర్వాత పవన్‌కు పాదాభివందనం చేయడం



కూడా ఈ ఇద్దరి మధ్య బంధాన్ని బలపడేలా చేసిందంటున్నారు.

**విధి నిర్వహణలో ఇద్దరి మధ్య పోటాపోటీ..**

వాస్తవానికి కూటమిలో రెండు పార్టీలు కానీ, ఇద్దరు నేతల మధ్య గాని ఈ స్థాయి సహకారం ఉంటే ఆ బంధం ఎక్కువ కాలం కొనసాగే అవకాశాలు ఉంటాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. పొత్తు కుదిరిన సమయంలో కూడా పవన్ తమ మధ్య పొత్తు 30 ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఇప్పుడు కూటమి నేతలు ఇద్దరూ ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుండటం శుభపరిణామంగా అభివర్ణిస్తున్నారు ఇరు పార్టీల నేతలు. మరోవైపు ఇద్దరు నేతలు తొలిసారి ఎమ్మెల్యేలు అయినప్పటికీ, ఇద్దరూ కీలక శాఖలకు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో ఇద్దరూ పోటాపోటీగా వ్యవహరిస్తూనే ఒకరినొకరు గౌరవించుకోవడం, ఒకరి నిర్ణయాలను ఒకరు అభినందించుకుంటూ ముందుకు సాగుతుండటమే పొలిటికల్ సర్కిల్స్‌లో ఎక్కువ చర్చకు దారితీస్తోంది.

**ఇరు పార్టీల్లోనూ సానుకూల దృక్పథాన్ని పెంచుతున్న లోకేశ్ తీరు..**

పవన్, లోకేశ్ మధ్య అనుబంధాన్ని చూస్తున్న వారు సైతం ఆశ్చర్యపోతున్నారు. సీఎం కుమారుడిగా, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఉన్న లోకేశ్ కూటమిలో ఇతర పక్షాలకు.. నేతలకు ఇంతలా గౌరవించడం కూడా చక్కని వాతవారణానికి కారణమవుతోందంటున్నారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ విషయంలో లోకేశ్ తీరు ఇరు పార్టీల్లోనూ సానుకూల దృక్పథాన్ని పెంచుతోందనే టాక్‌కు కారణమవుతోంది.

**పొత్తు ప్రకటన వెలువడిన నాటి నుంచి అనుబంధం..**

చంద్రబాబు అరెస్టు సమయంలో టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు జనసేనాని పవన్ ప్రకటించిన నుంచి ఇద్దరి మధ్య అనుబంధం పెనవేసుకుందని చెబుతున్నారు. కష్టకాలంలో అన్నలా అండగా నిలిచిన పవన్‌కు అప్పట్లో కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్ ఆ సంఘటననే స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేస్తున్నారంటున్నారు. అందుకే చంద్రబాబు సైతం పవన్‌కు సముచిత స్థానమే కల్పిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తన ఫొటోతో పాటు పవన్ ఫొటో కూడా ఉండేలా అధికారులకు సూచనలివ్వడాన్ని గుర్తుచేస్తున్నారు.

**రాజకీయ ప్రత్యర్థులకు మింగుడు పడని విధంగా కూటమి పావులు..**

మరోవైపు కూటమిలో కీలక భాగస్వామి బీజేపీ కూడా టీడీపీ, జనసేన నిర్ణయాలను స్వాగతిస్తూ తమ సహకారాన్ని అందిస్తోందంటున్నారు. పవన్ సూచన ప్రకారం పథకాలకు విద్యావేత్తల పేర్లు పెట్టడాన్ని బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా అభినందించారు. ఇలా ఒకవైపు పవన్, లోకేశ్ జోడెద్దులా ప్రభుత్వంలో పనిచేస్తుంటే సీఎం చంద్రబాబు, బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా తమ వైపు నుంచి కావాల్సిన సహకారమందిస్తూ కూటమిని మరింత బలోపేతం చేస్తున్నారు. మొత్తానికి రాజకీయ ప్రత్యర్థులకు మింగుడు పడని విధంగా కూటమి పావులు కదుపుతుండటం పవన్, లోకేశ్ మధ్య అనుబంధం ఆసక్తికరంగా సాగుతుండటమే రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# సర్వజన వైద్యశాలలో విశ్రాంతి ధామం ఏర్పాటుకు చర్యలు

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- వైద్య విద్య పై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సమగ్రంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విశ్రాంతి ధామం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు.





**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వజన వైద్యశాలలోని అత్యవసర చికిత్స విభాగం, ఇన్ పేషంట్, అవుట్ పేషంట్, శస్త్రశాల, జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, మార్చురి, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్, పల్మనరీ విభాగం, ధర్మశాల, కాలిన రోగుల వైద్య విభాగం, ఖైదీల వార్డు, మానసిక జబ్బుల విభాగం, ప్రభుత్వ మెడికల్ కళాశాల, పీజీ హాస్టల్స్, తదితర అన్ని విభాగాలను, వార్డులను జిల్లా కలెక్టర్ పూర్తిగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని తనిఖీ చేయడం జరిగిందని, అప్పుడు రోగుల కుటుంబాలకు విశ్రాంతి ధామం అవసరం ఉందని గుర్తించామన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల మెడికల్ కళాశాల కూడా కావడంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మెడికల్ ఎడ్యుకేషన్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుంచి ఈ రెండు రకాల ప్రాజెక్టులు కూడా మంజూరు అవుతాయన్నారు. రెండు రోజుల కింద ప్రభుత్వ సర్వజన వైద్యశాలను రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈరోజు తాము ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సమగ్రంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల నుంచి నిధులను ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు, మెడికల్ కళాశాలకు తీసుకువచ్చేందుకు మరియు వైద్యశాలలో చేపట్టిన ఆగిపోయిన వివిధ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సిఎస్ఆర్ యాక్టివిటీల కింద ఎవరైనా నిధులను ఇస్తే ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ కింద ఆయా ప్రాజెక్ట్ పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల వద్ద ఏవేవి మౌలిక సదుపాయాలు ఉన్నాయి, సదుపాయాల కల్పనపై క్షుణ్ణంగా పరిశీల చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ సూపరింటెండెంట్ లతో అన్ని వివరాలు ఆరా తీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, సిఎస్ఆర్ఎంలు పద్మజ, శివకుమార్, ఏపీఎమ్ఎస్ఐడిసి ఈఈ చంద్రశేఖర్, డిఈ లు శ్రీనివాస్ నాయుడు, గోపాలకృష్ణ, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి డా.సుజాత, పలువురు హెచ్వోడీలు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా బ్రాంచ్ ప్రారంభం



**తిరుపతి, సూర్య వాస్తవం:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎన్‌బిఎఫ్‌సి ధ్రువీకరణ పొందిన ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తమ సంస్థ సేవల విస్తరణలో భాగంగా బుధవారం తిరుపతిలో నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిన్వేస్కో హోల్డింగ్స్ ఎండి జక్కంపూడి రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రవీంద్ర మాట్లాడుతూ తెలంగాణ కేంద్రంగా ఈ ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పనిచేస్తుందని, ప్రారంభించిన అనతి కాలంలోనే 10 బ్రాంచ్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎమ్ఎస్ఎంఇ లను ప్రోత్సహించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట చేయడమే సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా నైపుణ్యత కలిగిన మహిళలను గుర్తించి వారికి బ్యాంకు రుణాలు పొందేల చేయడం, మంచి ప్రాజెక్టు తయారు చేసిన యువ పారిశ్రామికవేత్తలకు త్వరగా బ్యాంకు రుణాలను పెంచి వారి ఎదుగుదలకు ఉపకరిస్తున్నా న్నారు. ఇప్పటివరకు దాదాపు 50 కోట్ల రూపాయలను రుణాల రూపంలో వచ్చేలా ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కృషి చేయడం ఎంతో సంతోషకరమన్నారు. స్వల్పకాలంలోనే రుణ సదుపాయాలను ఏర్పాటు చేస్తూ సున్నా ఎన్పిఏ గుర్తింపును పొందామన్నారు. సంస్థ సేవల విస్తరణలో భాగంగా తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు సౌత్ ఇండియాలో ప్రజలకు ఆర్థిక సేవలను అందించేందుకు నూతన శాఖల ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకర మార్క్ డైరెక్టర్ కూరపాటి సాంబశివరావు, ఫిన్వేస్కో లోన్స్ హెడ్ కాపూరి రామారావు, ఫిన్వేస్కో వైస్ ప్రెసిడెంట్ స్టైలాల్ ఫిన్వేస్కో హోల్డింగ్స్ బిజినెస్ హెడ్ క్రాంతికే, ఏరియా మేనేజర్ వి.రమేష్, కె.నాగరాజు, కార్తిక్, బ్రాంచ్ మేనేజర్ వి.గిరిధర్, ఫిన్వేస్కో సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకట రమణ సేవలు అమూల్యం

-పదవీ విరమణ సన్మాన సభలో ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు



**తిరుపతి, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవీ విరమణ చేస్తున్న జి. వెంకటరమణ సేవలు అమూల్యమని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో బుధవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో ఆయన వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ వెంకటరమణ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. ఆయన శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన జి. వెంకటరమణ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(ఫైనాన్స్)(ఎఫ్ఎసి) వై. లక్ష్మీ నరసయ్య, డైరెక్టర్(ప్రాజెక్ట్స్)(ఎఫ్ ఎసి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, కె. ఆదిశేషయ్య, ఆర్. పద్మ, ఎన్. శోభా వాలంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, మురళి, చంద్రశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, శ్రీకాంత్, గోపాల కృష్ణ, వై. వెంకట రాజు, కృష్ణారెడ్డి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు, రిటైర్డ్ అధికారులు గురవయ్య, శారద, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అదనపు ఈవోకి సత్కారం

**తిరుపతి, సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్య చౌదరి టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు బుధవారం తిరుమలలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణమ్మ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో జరగబోయే సమావేశంలో చర్చించి సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్, క్లస్టర్ ఇంచార్జి శ్రీధర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, దంపూరి భాస్కర్ యాదవ్, మునిశేఖర్ రాయల్, తిరుమల అధ్యక్షులు రాజు యాదవ్, మన్యం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగం, టిడిపి తిరుమల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించండి

- ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

నంద్యాల సూర్య వాస్తవం: ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, ఎపిడి జుబేదా, ఎంపీడీవో కులాయమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# టిటిడి ఈవోను కలిసిన ఎస్వీయూ విసి, రిజిస్టర్



తిరుపతి, సూర్య వాస్తవం: తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జె శ్యామల రావును ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు బుధవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా శ్యామల రావు ఉన్నప్పుడు ఎస్వీయూతో అయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీనికి ఈవో సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఎస్వీయూ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఈవో తెలిపారు.

# నేడు గుండుమలకు ముఖ్యమంత్రి రాక

**మడకశిర, సూర్య వాస్తవం:** మడకశిర మండలంలోని గుండుమల గ్రామంలో ఆగస్టు నెల ఒకటవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు పలు కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు ఒకటో తేదీన నంద్యాల జిల్లాలో శ్రీశైలం మండలం సున్నిపేటలో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అక్కడ్నుంచి ఆగస్టు ఒకటో తేదీన మధ్యాహ్నం 1.45 గంట లకు మడకశిర మండలంలోని గుండుమల పాలిటెక్నిక్ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ కుచేరుకుంటారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్దిదారులకు సీఎం పంపిణీ చేసి, గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహిస్తారు. మలబరితోట లో మంచి ఫలితాలు సాధించిన రైతు పండించిన పంటను పరిశీలిస్తారు, రైతుతో ముఖాముఖిగా కార్యక్రమం లో ముఖ్యమంత్రి పాల్గొంటారు 3,20 గంటలకు కక్రియమ్మదేవి దేవాల యంలో అమ్మవారినిదర్శించుకుంటారు. సాయంత్రం 4.35 గంటలకు మడకశిర మండలంలోని గుండుమల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ నుండి బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్లో పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయా నికి 4.55 గంటలకు చేరుకుంటారు. పుట్టపర్తి విమానాశ్రయం నుండి సాయంత్రం 5.05 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లనున్నారు.

# పార్టీకి సేవలు అందించిన వారికి నామినేటెడ్ పదవులు

-మంత్రి నారా లోకేష్‌కు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి వినతి



తిరుపతి, సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిస్వార్థంతో నిరంతరం కృషిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కల్పించి ఆదరించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి వారిపై పోలీస్ వాళ్లు కేసులు నమోదు చేశారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీ కోసం నిరంతరం పోరాడుతున్నమన్నారు. అటువంటి వారిని గుర్తించి నామినేటెడ్ పదవులలో చిత్తూర జిల్లాకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే తిరుపతి స్థానికులకు టీటీడీ బోర్డులో సభ్యులు గా అవకాశం కల్పించి వారిని అడుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా నారా లోకేష్ త్వరలో నియమించే నామినేట్ పదవులలో తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు అందరితో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# గంగమ్మకు వేడుకగా ఎమ్మెల్యే ఆరణి సారె



తిరుపతి, సూర్య వాస్తవం: తిమ్మినాయుడుపాలెం గంగమ్మ జాతర వేడుకగా జరుగుతున్నాయి. గంగమ్మకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సారె బుధవారం మధ్యాహ్నం సమర్పించారు. టిడిపి నాయకులు వెంకటరత్నం ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. గంగమ్మకు సారె సమర్పించిన అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు. గంగమ్మ ఆశీస్సులు తిమ్మినాయుడుపాలెం వాసులతో పాటు తిరుపతి ప్రజలపైనా మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బిజి కృష్ణ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, భాను, కుమార్, సుధా, లోకేష్, మునస్వామి, ఖాయం వెంకటరత్నం, స్థానిక టిడిపి, జనసేన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వేడుకగా సచివాలయనికి భూమి పూజ

-తిరుమలవాసులకు త్వరలో అందుబాటులోకి సచివాలయం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, సూర్య వాస్తవం:** తిరుమల వాసులకు త్వరలో సచివాలయం అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం తిరుమల బాలాజినగర్ లో నూతన సచివాయలం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమిపూజ నిర్వహించారు. 50లక్షలతో సచివాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తిరుమలలో సచివాలయం ఏర్పాటు కానుండటం శుభపరిణామమన్నారు. సచివాలయం అందుబాటులోకి వస్తె తిరుమలవాసులకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తిరుమల నుంచే సిఎం చంద్రబాబు నాయుడు ప్రక్షాళన ప్రారంభించారని గుర్తుచేశారు. తప్పు చేసిన వాళ్లకు శిక్ష తప్పదని పునరుద్ఘాటించారు. కాగా జనసేన సభ్యత్వ నమోదు కు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. పదివేల క్రియాశీలక సభ్యత్వం టార్గెట్ పెట్టుకోగా ఇప్పటికే పద్నాలుగు వేల మంది సభ్యత్వం, రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. జనసేన అధ్యక్షులు క్రియాశీల సభ్యతవ్వ నమోదును ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. కావున పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతిపరులు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకుని పవన్ కళ్యాణ్ ను బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, దంపూరి భాస్కర్ యాదవ్, రాజు యాదవ్, శివ షణ్ముగం, జనసేన తిరుమల అధ్యక్షులు పగడాల మురళి, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, జీవ, సుధా, రమణ, కుమార్, బాలు, విఘ్నేష్, భాస్కర్, పాండు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సేవలు అందించండి

- అదనపు ఈవోకు ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి, సూర్య వాస్తవం: శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అదనపు ఈవో వెంకయ్య చౌదరిను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. బుధవారం టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరిని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిశారు. ఇటీవల అదనపు ఈవో గా బాధ్యతలు స్వీకరించిన వెంకయ్య చౌదరికి శాలువ కప్పి శ్రీవారి ప్రతిమను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల జనసేన అధ్యక్షులు మురళితో పాటు జనసేన తిరుమల కమిటీని అదనపు ఈఓ కు పరిచయం చేశారు. అలాగే జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిని ఎమ్మెల్యే పరిచయం చేశారు. కాగా స్థానికుల సమస్యలతో పాటు భక్తులకు మెరుగైన సౌఖ్యరాల కల్పనపై అదనపు ఈవొకు ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో ఆగమ విరుద్ధమైన ఎన్నో పనులు చేశారని అదనపు ఈఓ దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకొచ్చారు. భక్తుల దర్శనాల సమయాల మార్పు చేర్పులు, అనుమతిలేని హాకర్స్ తొలగింపు, గ్యాస్ గోడౌన్ పునరుద్ధరణ, బాలాజీ నగర్ వాసులకు చిరంజీవి ఇచ్చిన హామీలను అదనపు ఈవో దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై అదనపు ఈవో సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీటింగ్ ఏర్పాటు చేసి చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సమీక్ష నివేదికల సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్



**తిరుపతి సూర్య వాస్తవం:** ఆగస్టు మొదటి వారంలో ముఖ్యమంత్రి కలెక్టర్ల సమీక్ష ఉన్న నేపథ్యంలో మునిసిపల్ కార్పొరేషన్, పరిశ్రమలు, పర్యాటక ముఖ్య శాఖల అధికారులు ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ఆగస్ట్ నెలమొదటి వారం సిఎం కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై మునిసిపల్ కార్పొరేషన్, పర్యాటక శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ తదితర శాఖలపై సమీక్షిస్తూ పవర్ ప్రెజెంటేషన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, జెడి పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్, జడ్ ఎం ఏపీ ఐఐసి చంద్ర శేఖర్, ఎస్డిసి నరసింహులు, సంచాలకులు పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ గిరిధర్ పాల్గొన్నారు.

# హేమలత నుండి ఖాళీ చెక్కులను ఇప్పించండి

-మీడియా ముందు బాధితురాలు గాయత్రి వేడుకోలు

తిరుపతి, సూర్య వాస్తవం: మాజీ ఆర్.పి హేమలత నుండి మేము ఇచ్చిన కాలిచెక్కులను తిరిగి ఇప్పించాలని ఆమె బాధితులు గాయత్రి, మహేశ్వరి పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడేళ్లుగా మెప్మా లో పనిచేస్తున్న ఆర్పి హేమలత అక్రమ వడ్డీ వ్యాపారాలు, సంఘాలలో మోసాలుతో ఎన్నో కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చిందని, ఈమె నుండి పరిష్కారం కావాలని కోరుతూ కాళ్లు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోలేదన్నారు. మీడియా ద్వారా సమస్య తెలుసుకున్న జనసేన పార్టీ తిరుపతి నగర కార్యదర్శి రాజేష్ ఆచారి చొరవ తీసుకొని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్పి హేమలతను విధులు నుండి తొలగించాలని సూచించారు. దీంతో హేమలత బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ జనసేన పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

